RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 236 | శుక్రవారం, మార్చి 28, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2

**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

# మైకంలో మాట్లాడాను పెద్దమనసుతో క్షమించండి!




### పాత్రికేయులను ప్రాధేయపడిన ఫారెస్ట్ అధికారి శ్యామ్ సుందర్..!

### ప్రభుత్వ అధికారులు పాలన మరచి విధులకు విడ్డూరంగా పనిచేస్తున్న వైనం

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చి 28 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అటవీ శాఖలో కొనసాగుతున్నట్లు ఆ శాఖ అధికారులే ఒప్పుకోవడం విశేషం....గురువారం "జనసముద్రం పత్రికలో విలేకరులు బెగ్గర్లు అన్న వార్తకు స్పందించి"...!! రైల్వే కోడూరు రేంజ్ అధికారి శ్యామ్ సుందర్ పాత్రికేయులను బ్రతిమలాడారు. ఈ సందర్భంగా ఆయన మతి తప్పి మైకంలో విలేకరులతో దురుసుగా ప్రవర్తించినందుకు పెద్ద మనసుతో నన్ను క్షమించాలని ఆయన పాత్రికేయులను ప్రాధేయపడ్డారు. గురువారం స్థానిక అటవీ శాఖ కార్యాలయానికి కొంతమంది పాత్రికేయులను ప్రాధేయపడి పిలిపించుకున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయుల వృత్తి సమాజానికి ఎంత ముఖ్యమో అన్నది తెలియలేదన్నారు. అదేవిధంగా మైకం మత్తులో తన బాధ్యతలను కూడా విస్మరించి మాట్లాడటం తప్పే అన్నారు. ఇక్కడ జరిగే కొయ్య రంపపు కోత మిషన్లు మొదలుకొని మొదలుకొని సాధారణ కలప నుంచి చందనం వరకు తాను పట్టుకున్న అక్రమ కలప సరుకును, రవాణాను అడ్డుకుని వారి నుంచి వసూలు చేసే అక్రమ సొమ్మును సుమారు 60 శాతం పైగా పై స్థాయి అధికారులకి అందజేయడం జరుగుతుందన్నారు. ఇవన్నీ మా శాఖలో గోప్యంగా జరిగేటివినని తెలిపారు. అయితే నా బాధను మీకు వివరించేందుకే ఇలాంటి నిజాలను చెప్పాల్సి వచ్చిందని ఆయన దీనంగా అన్నారు. పై స్థాయి అధికారులు పెట్టే ఒత్తిళ్లతో ఏ రోజు విధులలో భాగంగా ఏమి చేయాలో, తను ఏమి చేస్తున్నానో తనకే తెలియదు అన్నారు. తనకు అత్యంత స్వల్పకాలం మాత్రమే పదవీ విరమణ ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో పై స్థాయి అధికారులు చెప్పే

(మిగతా 2వ పేజీలో)





# లక్షల్లో వసూళ్లు - పరీక్షల్లో కాపీలు!

### సహకరిస్తున్న చీపులు - కళ్ళు మూసుకున్న స్క్వాడ్ అధికారులు!

### జోరుగా మాస్ కాపీంగ్ ఇన్విజలెటర్లకు విందులు!

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్**
**మార్చ్ 27 జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా లోని విద్యావ్యవస్థ ఎవరికీ ఎవరు తీసిపోరు, ప్రైవేటు యాజమాన్యాలు పరీక్ష కేంద్రాలకు వెళ్లే ఇన్విజిలెటర్లకు విందులు జేబులు నింపుతుంటే ప్రభుత్వ యాజమాన్యం వారికంటే మేమేం తక్కువంటూ పదవ తరగతి పిల్లల దగ్గర భారీగా వసూళ్ళు చేసి చీపులకు, స్కోడ్ లకు జేబులు నింపుతున్నారు.ఈ నెల 17 నుంచి ఇప్పటివరకు జరిగిన పబ్లిక్ పరీక్షలు చూసి రాతల పరీక్షలుగా పుస్తకాలు పెట్టి రాయడం విశేషం. ఇలాంటి ప్రత్యేకతలు కుడా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ల్లో పని చేస్తున్న పిల్లలకే జరుగుతుండడం ఇంతకంటే దారుణం ఇంకోటి ఉండదు ఇది కుడా అన్నమయ్య జిల్లాలోని రైల్వే కోడూరు నియోజకవర్గం లోని పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రలదే ఘనత.రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 17 నుంచి నిర్వహిస్తున్న



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చూసి రాతల రేట్లు లక్షల్లోనే పలుకుతున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు కొంతమంది స్కూల్ ళ్లకు స్వస్తి పలికి

(మిగతా 2వ పేజీలో)

# కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ వర్సెస్ కేటీఆర్

### రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న కేటీఆర్

### కాళేశ్వరంను కూలేశ్వరమని మంత్రులు అనడం సరికాదని వ్యాఖ్య

### గతంలో కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులతోనే నీటిని ఇవ్వవచ్చన్న రేవంత్



కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. పంటలు ఎండిపోయి రైతులు నష్టపోతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును 'కూలేశ్వరం' అంటూ మంత్రులు మాట్లాడటం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆలోచన లేకుండా భారీ ప్రాజెక్టును 'కూలేశ్వరం' అని సంబోధించవద్దని కేటీఆర్ హితవు పలికారు. కాళేశ్వరం కూలిపోయిందని చెబుతున్న ముఖ్యమంత్రే, కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్?కు నీరు తెస్తానని పేర్కొనడం విడ్డూరంగా ఉందని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి అపరిచితుడిలా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కూలిపోతే కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, బస్వాపూర్ ప్రాజెక్టులు కూడా ఉండవని ఆయన స్పష్టం చేశారు. రైతులను పట్టించుకోవడం లేదన్న కేటీఆర్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకపోయినా గోదావరి జలాలను వినియోగించే అవకాశం ఉందని ఆయన తేల్చి చెప్పారు. కమీషన్లు, ఫామ్ హౌస్‌ల కోసమే రీడిజైన్ల పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టును

(మిగతా 2వ పేజీలో)



# కుటుంబ వ్యవస్థ క్షీణతపై సుప్రీంకోర్టు ఆందోళన

- వసుధైక కుటుంబం భావనను విస్మరిస్తున్నామని వ్యాఖ్య
- కుటుంబ కలహాలపై విచారణ సందర్భంగా వ్యాఖ్యలు
- ఒంటరి కుటుంబాల సంఖ్య పెరుగుతోందని ఆవేదన



# గేట్స్ ఫౌండేషన్ తో ఒప్పందం అమలుకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసిన ఏపీప్రభుత్వం

- కీలక రంగాల్లో ఏపీ ప్రభుత్వానికి గేట్స్ ఫౌండేషన్ సహకారం
- ఇటీవల బిల్ గేట్స్ తో సమావేశమై చర్చించిన సీఎం చంద్రబాబు
- నేడు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ

# మంత్రి నారా లోకేశ్ చొరవతో గుండెను తరలించేందుకు గ్రీన్ ఛానల్

### చెరుకూరి సుష్మ అనే మహిళ బ్రెయిన్ డెడ్

### అవయవదానానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యులు

### గుంటూరు నుంచి తిరుపతికి గుండె తరలింపు

### ప్రత్యేక విమానం ఏర్పాటు చేసిన మంత్రి నారా లోకేశ్



ఏపీ మంత్రి నారా లోకేశ్ చొరవతో గుంటూరులోని రమేష్ ఆసుపత్రి నుంచి తిరుపతికి గ్రీన్ ఛానల్ ద్వారా ఒక మహిళ గుండెను విజయవంతంగా తరలించారు. చెరుకూరి సుష్మ అనే మహిళ బ్రెయిన్ డెడ్ అవ్వడంతో ఆమె కుటుంబ సభ్యులు అవయవదానానికి ముందుకు వచ్చారు. రమేష్ ఆసుపత్రి యాజమాన్యం గుండెను తిరుపతికి తరలించడానికి గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేశ్ కు విజ్ఞప్తి చేసింది. వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్ ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. గుంటూరు నుంచి గన్నవరం విమానాశ్రయానికి, అక్కడి నుంచి రేణిగుంటకు, ఆపై తిరుపతిలోని ఆసుపత్రికి గుండెను తరలించారు. ఈ మొత్తం ప్రక్రియ కోసం అవసరమైన గ్రీన్ ఛానల్ ఏర్పాటు కోసం లోకేశ్ ప్రత్యేకంగా శ్రద్ధ చూపించారు. ఈ సందర్భంగా మృతురాలి భర్త శ్రీనివాస్ మాట్లాడుతూ, తన భార్య అనారోగ్యం బారిన పడి కోమాలోకి వెళ్లారని, అవయవదానం ద్వారా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపే అవకాశం ఉందని వైద్యులు చెప్పడంతో కుటుంబ సభ్యులతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ సహకారంతో తిరుపతిలో ఉన్న వ్యక్తికి గుండెను అందించడం సంతృప్తిగా ఉందని అన్నారు.

# మైకంలో మాట్లాడాను పెద్దమనసుతో క్షమించండి!




ఆదేశాలు అవినీతి అక్రమాలు అని తెలిసినప్పటికీ వీటిని చేయక తప్పడం లేదన్నారు. తమ స్వలాభాల కోసం కిందిస్థాయి అధికారులు ఎన్నడూ అక్రమాలు, అన్యాయాలు చేయరన్నారు. పై స్థాయి అధికారులు వారి చేతులకు మట్టి అంటకుండా మా నుంచి ఇలాంటి అక్రమ అవినీతి దందాలు చేయించి పై అధికారులు జేబులు నింపుకుని పబ్బం గడుపుకుంటున్నారన్నారు. ఇది సమాజంలో జగమెరిగిన సత్యమేనన్నారు.ప్రతి నెల మా నుంచి వారికి అందజేసే అక్రమ సొమ్ము ముడుపులు చెబితే మీరే ఆశ్చర్యపోతారన్నారు. ఇన్ని ఇబ్బందులు పడి పై స్థాయి అధికారులను లక్షల్లో లంచాలు ఇచ్చి వారి నుంచి మాకు ఎలాంటి రిమార్కులు లేకుండా అష్ట కష్టాలు పడి ఉద్యోగాలు నిలుపుకొని తమ కుటుంబాలను పోషించుకునే పరిస్థితి మాలాంటి అధికారులదేనన్నారు. దీనికి అక్కడున్న విలేకరులు ప్రస్తుతం ఉన్న డీఎఫ్ఓ అధికారి ఇలాంటి లంచాలను ప్రోత్సహిస్తారా, ఆయన ఐఎఫ్ఎస్ అధికారి కాదా అన్న ప్రశ్నకు ఎఫ్ ఆర్ ఓ శ్యాంసుందర్ అధికారాలు పెద్దవే, హోదాలు మరింత గొప్పవే అయితే డబ్బు ఎవరికి చేదు కాదు, శత్రువు అంతకంటే కాదు. ఆ స్థాయి అధికారులకు అదేస్థాయిలోనే ఎంతో రహస్యంగా ముడుపులు అందించాల్సిన పరిస్థితి మాది. ఇవన్నీ మీకు చెబితే మా ఉద్యోగాలే ఉండవు. ఇలాంటి నిజాలు మీకు చెప్పుకోకపోతే మా బాధలు అర్థం చేసుకోక మన మధ్య విభేదాలు చోటుచేసుకుని మాపై పత్రికల్లో ప్రచురించి కొన్ని ఇబ్బందులకు గురిచేస్తారు. ఇలాంటివి బయటపడకుండా ఈ మాటలు నేను మీతో అనలేదు , మీరు వినలేదు అన్నట్టు, రెండు చేతులు ఎత్తి దండం పెడతా నన్ను క్షమించండి అని దీనంగా బ్రతిమిలాడుకున్నారు.రైల్వే కోడూరులో ఉన్న కలపను కోసే మిల్లులు ఎన్ని ఉన్నాయి. వాటిలో మీకు ఎంత మేరా వాటా అన్న మరో ప్రశ్నకు అవన్నీ ప్రైవేటు వ్యక్తుల కోత మిషన్లు. నేను ప్రభుత్వ ఉద్యోగిని.అయితే అక్రమంగా తీసుకొచ్చే కలపను అనుమతి లేకుండా కోయరాదు. ఇలాంటి వాటిని ఎలాంటి అనుమతులు లేకుండా ఉన్న కొయ్య మిషన్లలో తన పేరు చెబితే ఎలాంటి అనుమతి పత్రం లేకుండా మిషన్ల యజమానులు కటింగ్ చేస్తారు. ఈ విధంగా అక్రమ కలపకొయించే వ్యాపారులకు, కటింగ్ చేసే మిషన్ యజమాన్లకు పెనాల్టీలు లేకుండా, అనుమతి పత్రాలు లేకుండా మా మధ్య ఒప్పందాలు కుదుర్చుకుని తాను చెప్పి పనులు జరిపించడం వల్లనే వారి నుంచి వచ్చే మొత్తాన్ని ప్రతినెల పై అధికారులకు పల్లెములో పెట్టి,దండం పెట్టుకుని మొక్కుబడి చెల్లించుకుంటున్నామన్నారు. ఇది మా శాఖలో ఎంతటి వారున్నా ఆనవాయితీగా జరిగే అవినీతి తంతే అనుకోండి. ఇలాంటి ఓరల్ అనుమతులతో మీ పేర్లు చెప్పి అక్రమ కలపను కోయించుకునే వ్యాపారులు, కోసే యంత్రాల యజమానులు కలపమాటున విలువైన కలపను ఎంత అక్రమంగా తరలించి అక్రమంగా కోయించి ఏ మేరకు అక్రమ సంపాదన సంపాదించుకుంటున్నారో దీనివలన మీకు ఇచ్చే సుంకాల కంటే ప్రభుత్వ ఆదాయానికి, ప్రజా ధనానికి ఎంత గండి పడుతుందో ఒకసారి ఆలోచించారా అన్న ప్రశ్నకు నన్ను ఇక వదలండి తెల్లవారులు చెప్పినా సీతకు రాముడేమంటూ మీరు వేసే తికమక ప్రశ్నలకు మావద్ద సమాధానం లేదు. ఎన్నిసార్లు అడిగినా పెద్ద జంతువులు బ్రతకాలంటే చిన్న జంతువులను చంపాల్సిందే. మా పై స్థాయి అధికారులకు ప్రతి నెల ఆనవాయితీగా భారీ స్థాయిలో ముడుపులు చెల్లించాలంటే పల్లెల్లో ఉన్న రైతులు పండించే కలప మొదలుకొని , పెద్దపెద్ద అడవుల్లో ఉండే విలువైన కలప వరకు అక్రమంగా తరలించే వ్యాపారులను, చూసి చూడనట్టు వ్యవహరించి వారి వద్ద అక్రమంగా దోచుకుని , మేము మొక్కుబడి ముడుపులు చెల్లించుకోవలసిందే. ఇది మాకు తప్పని కర్మే అని చెప్పవచ్చు. దీనివలన ప్రభుత్వ ఆస్తి కొల్లగొట్టినా, ప్రభుత్వ ఆదాయానికి గండిపడినా, ప్రజాధనం కళ్ళ ఎదుటే దోచుకుని పోతున్న,నష్టం కలుగుతున్నా మా పై స్థాయి పెద్ద అధికారులకు ఎలాంటి సుఖ సౌఖ్యాలు కొరత లేకుండా చూడాల్సిన బాధ్యతే మాదని, మా బాధలు అర్థం చేసుకోవాలని, తెలియక మత్తు మైకంలో మిమ్మల్ని మాట్లాడినందుకు పదేపదే పెద్ద మనసుతో క్షమించమని ఎఫ్ఆర్ఓ శ్యాంసుందర్ దీన స్వరంతో బంగపడ్డారు.

# కుటుంబ వ్యవస్థ క్షీణతపై సుప్రీంకోర్టు ఆందోళన

**వసుధైక కుటుంబం భావనను విస్మరిస్తున్నామని వ్యాఖ్య**

**కుటుంబ కలహాలపై విచారణ సందర్భంగా వ్యాఖ్యలు**

**ఒంటరి కుటుంబాల సంఖ్య పెరుగుతోందని ఆవేదన**



భారతీయ కుటుంబ వ్యవస్థ క్షీణిస్తోందని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. వసుధైక కుటుంబం అనే భావనను విశ్వసించే మనం సొంత కుటుంబ సభ్యులతోనే కలిసి ఉండలేకపోతున్నామని కోర్టు విచారం వ్యక్తం చేసింది. ఈ ధోరణి ఒంటరి కుటుంబాలకు దారితీస్తోందని వ్యాఖ్యానించింది. ఉత్తరప్రదేశ్ లోని సుల్తాన్‌పూర్ జిల్లాకు చెందిన ఒక మహిళ తన పెద్ద కొడుకును ఇంటి నుంచి బయటికి పంపించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం విచారించింది. కుమారుడు తల్లిని అవమానించాడని లేదా ఆమె జీవితంలో జోక్యం చేసుకున్నాడని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవని కోర్టు తెలిపింది. ఆస్తికి తండ్రి మాత్రమే యజమాని అని చెప్పలేమని, కుమారుడికి కూడా అందులో వాటా ఉంటుందని కోర్టు పేర్కొంది. కొడుకును ఇంటి నుంచి పంపించేంత తీవ్రమైన చర్యలు తీసుకోవలసిన అవసరం లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ జిల్లాకు చెందిన కల్లూ మాల్, సంతోలా దేవీ దంపతులకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అయితే కుమారులకు, తల్లిదండ్రులకు మధ్య సత్సంబంధాల్లేవు. తమ కుమారుల నుంచి జీవనభృతి ఇప్పించాలంటూ 2017లో స్థానిక ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించగా... తల్లిదండ్రులకు నెలకు రూ.8 వేలు చెల్లించాలంటూ ఆదేశించింది. ఈ క్రమంలోనే పెద్ద కుమారుడికి, తల్లిదండ్రులకు మధ్య ఆస్తి వివాదం చెలరేగింది. ఇది కొనసాగుతుండగానే... కల్లూ మాల్ మృతి చెందారు. దాంతో సంతోలాదేవి తన పెద్ద కుమారుడికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆమె పిటిషన్ పై విచారణ సందర్భంగా కోర్టు కుటుంబ వ్యవస్థపై కీలక వ్యాఖ్యలు చేసింది. మనమంతా వసుధైక కుటుంబం అనే భావనను నమ్ముతామని, కానీ కుటుంబ ఐక్యతను కాపాడుకోవడంలో విఫలమవుతున్నామని పేర్కొంది. కుటుంబం అనే భావన కనుమరుగవుతోందని, మనం ఒక వ్యక్తి, ఒక కుటుంబం అనే వ్యవస్థకు చేరువలో ఉన్నామని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది.

# కృష్ణాజలాలు, కాళేశ్వరంపై వాదోపవాదాలు



హైదరాబాద్: సాగునీటి జలాల విషయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మధ్య మాటల యుద్ధం సాగింది. గోదావరిలో తమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని మరో ప్రత్యామ్నాయం చూసుకోవాలని సీడబ్ల్యూసీ సూచించిందని హరీశ్‌రావు చెబుతూ అందుకు సంబంధించిన లేఖ తన వద్ద ఉందన్నారు. దీంతో మంత్రి ఉత్తమ్ స్పందిస్తూ..'మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టడానికి సీడబ్ల్యూసీ ఎలాంటి సిఫారసు చేయలేదు. ఆ తప్పుడు వాదనతో రూ. లక్ష కోట్లు వృథా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన ఐదుగురు చీఫ్ ఇంజనీర్ల కమిటీ కూడా మేడిగడ్డ వద్ద బరాజ్ నిర్మాణం చేయొద్దని సిఫారసు చేసినా పట్టించుకోలేదు'అని అన్నారు, సాగునీటి పద్దుపై బుధవారం రాత్రి శాసనసభలో జరిగిన చర్చ సందర్భంగా ఈ వాదోపవాదాలు జరిగాయి. 'ఐదుగురు చీఫ్ ఇంజనీర్లు ఇచ్చిన నివేదిక మేడిగడ్డ వద్ద బరాజ్ నిర్మించొద్దని కాదు. మేడిగడ్డ నుంచి మిడ్‌మానేరుకు నేరుగా ఎత్తిపోయడం సాధ్యం కాదు'అని మాత్రమేనని హరీశ్‌రావు అన్నారు. కృష్ణాజలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు, ఏపీకి 512 టీఎంసీలు తీసుకునేలా ఒప్పందంపై సంతకాలు పెట్టిందే హరీశ్‌రావు, కేసీఆర్ హయాంలో అని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలోనే ఏపీకి నీటిని తరలించడానికి ప్రాజెక్టులు నిర్మిస్తుంటే మౌనంగా ఉన్నారని మంత్రి ఆరోపించారు.

దీనిపై హరీశ్ స్పందిస్తూ.. అది కేవలం తాత్కాలిక సర్దుబాటు మాత్రమేనని, సెక్షన్ మూడు కింద సుప్రీంకోర్టుకు వెళ్లి,.. బచావత్ విచారణ జరిగేలా ఉత్తర్వులు తీసుకొచ్చామని ఇప్పుడు ప్రభుత్వం సరిగా వాదిస్తే 555 టీఎంసీలు తెలంగాణకు సులభంగా తెచ్చుకోవచ్చని సూచించారు.

### ప్రాణహిత ప్రాజెక్టును నిర్మించి తీరుతాం : ఉత్తమ్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను సస్యశ్యామలంగా చేసే ప్రాణహిత ప్రాజెక్టును నిర్మించి తీరుతామని ఉత్తమ్ అన్నారు. పదేళ్లపాటు ఆదిలాబాద్ జిల్లాను ఎండబెట్టి అక్కడి రైతులను అష్టకష్టాల్లోకి నెట్టింది బీఆర్ఎస్ పాలన ఘనకార్యమే అని విమర్శించారు. పదేళ్లలో కాళేశ్వరం వల్ల ఆయకట్టు పెరగలేదన్నారు. ఏడాదిన్నరగా కాళేశ్వరం ప్రాజెక్టు పనిచేయనప్పటికీ యాసంగిలో 153 లక్షల మెట్రిక్ టన్నులు, రబీలో 131 లక్షల టన్నుల వరి దిగుబడి రానున్నట్టుచెప్పారు. ఈ సమయంలో హరీశ్‌రావు జోక్యం చేసుకుంటూ కేసీఆర్ ముందుచూపు వల్లే వరిసాగు పెరుగుతూ వచ్చిందన్నారు. ఇంతలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ సభ్యులు వాదప్రతివాదనలకు దిగడంతో సభలో తీవ్ర గందరగోళం చోటుచేసుకుంది. ఆ తర్వాత నిరసన వ్యక్తం చేస్తూ కూర్చుంటున్నట్టు హరీశ్‌రావు తెలిపారు.

### నేరపూరిత నిర్లక్ష్యం బీఆర్ఎస్‌ది : బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నేరపూరిత నిర్లక్ష్యం వల్లనే ఆదిలాబాద్ జిల్లా రైతులు కరువులో కొట్టుమిట్టాడుతున్నారని బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ అన్నారు. 'సాగునీరు ఇవ్వకుండా రైతులను తీవ్రగోసలోకి నెట్టిన బీఆర్ఎస్ పార్టీకి ఉమ్మడి ఆదిలాబాద్ రైతుల ఊసురు ముట్టింది. మరింత అనుభవిస్తారు'అని ఆవేశంగా పాల్వాయి హరీశ్ అన్నారు. దీంతో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగడంతో గందరగోళం చోటుచేసుకుంది. మంత్రి సీతక్క జోక్యం చేసుకుంటూ ఆదిలాబాద్ రైతుల గోసను పాల్వాయి హరీశ్ వ్యక్తం చేశారని. ఆయనపైకి బీఆర్ఎస్ సభ్యులు గొడవకు దిగడం సరికాదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చెడిపోయిన ధాన్యం టెండరు వేశారని, ఏడాదిన్న గడిచినా కాంట్రాక్టర్ డబ్బులు చెల్లించకపోవడంపై సమాధానం చెప్పాలన్నారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. మార్చిలోగా డబ్బు చెల్లించకపోతే ఆ టెండర్‌ను రద్దు చేస్తామని స్పష్టం చేశారు.

## లక్షల్లో వసూళ్లు - పరీక్షల్లో కాపీలు!

రాజకీయాల వైపు మొగ్గు చూపుతూ పరీక్షల సమయాలలో కాఫీల కోసం సులువైన మార్గాలను ఎంచుకున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే ఓబులవారిపల్లి మండలంలోని ఓబులవారిపల్లి హై స్కూల్, తల్లెం వారి పల్లి హై స్కూల్, కోడూరులో హెచ్ ఎం ఎం హై స్కూల్ లో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, బాలికల ఉన్నత పాఠశాలల తో పాటు నియోజకవర్గంలోని పుల్లంపేట, చిట్వేలి, పెనగలూరు మండలాలలో పరీక్షల్లో కాపీలు బాగానే జరుగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఓబులవారిపల్లె, రైల్వే కోడూరులో కొంతమంది ఉపాధ్యాయులు కాఫీలు వ్రాయించి పాస్ చేయిస్తామని ఒక్కో విద్యార్థి నుంచి 3000 మొదలుకుని 5000 వరకు లక్షల్లో వసూలు చేసి పరీక్షల్లో కాపీలకు సహకరిస్తునట్లు తెలిసింది.ఓబులవారిపల్లి మండలంలో గత పదేళ్లుగా ఈ ఆనవాయితీ కొనసాగుతూనే ఉన్నప్పటికీ పై స్థాయి అధికారుల నుంచి ఏమాత్రం చర్యలు లేవు. కొంతమంది ఉపాధ్యాయులు లక్షలు వసూలు చేయడంతో వీటిని పంచుకుని పై స్థాయి అధికారులు చేతులు కలిపి వాటాలు పంచుకుని పరీక్షల్లో కాఫీలకు బాగానే సహకరిస్తున్నట్లు తెలుస్తుంది. వీటికి ప్రధానంగా ఆయా పరీక్ష కేంద్రాలలో పని చేసే చీపులు, డిపార్ట్మెంట్ చీపులు కాఫీలకు సహకరిస్తే వీటి పట్ల తనిఖీలు జరిపి అరికట్టాల్సిన స్క్వాడ్ అధికారులు కళ్ళు మూసుకుని తిరుగుతున్నట్లే తెలుస్తుంది. దీంతో చదువుకున్న విద్యార్థుల నష్టం ఒకింత అయితే కాఫీలు జరగని కేంద్రాలలో పరీక్షలు రాసే విద్యార్థుల పరిస్థితి అయోమయంగా ఉంది. దీంతో చదువు వచ్చిన విద్యార్థులు చతికలబడక తప్పడం లేదు. చూసి రాసిన విద్యార్థులు మంచి మార్కులతో లంచాలిచ్చి పాస్ అవుతున్నట్లు విద్యార్థుల్లోనే గుసగుసలు వినబడుతున్నాయి. ఓబులవారిపల్లి మండలంలోని ఇద్దరు, ముగ్గురు ఉపాధ్యాయులకు ప్రతి ఏటా పదవ తరగతి విద్యార్థులకు కాఫీలు కొట్టి పాస్ చేయించి త్రిబుల్ ఐటీ లో సీట్లు వచ్చేలా నమ్మ బలికించి ప్రతిఏటా లక్షల్లోనే వసూలు చేసి దండుకుంటున్నట్లు తెలుస్తుంది. ఈ విషయం పసిగట్టిన ప్రభుత్వ శాఖల అధికారులు ఓబులవారిపల్లి మండలం నుంచి పాసైన విద్యార్థులకు కాపీలతో పాసయ్యారనే ఉద్దేశంతో త్రిబుల్ ఐటీలలో సీట్లు ఇవ్వడం కూడా నిలిపివేశారు. పై స్థాయి విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరుచుకుని పరీక్ష కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి కష్టపడి చదివిన విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ వర్సెస్ కేటీఆర్

నిర్మించారని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం పేరుతో ఎవరెన్ని అక్రమాలు చేశారో నిరూపించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఇంకా ఎంత కాలం అబద్ధాలు చెబుతారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో నిర్మించిన ప్రాజెక్టులతోనే సాగునీరు అందించవచ్చని, కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులు అవసరం లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. ఈ ప్రాజెక్టులపై నిజనిర్ధారణ కమిటీ వేయడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ, దీనిపై ఏకసభ్య కమిషన్ విచారణ జరుపుతోందని తెలిపారు. ఈ కమిషన్ ఇచ్చే నివేదికను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సభ్యుల ముందు ఉంచుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## గేట్స్ ఫౌండేషన్ తో ఒప్పందం అమలుకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసిన ఏపీ ప్రభుత్వం

**కీలక రంగాల్లో ఏపీ ప్రభుత్వానికి గేట్స్ ఫౌండేషన్ సహకారం**

**ఇటీవల బిల్ గేట్స్ తో సమావేశమై చర్చించిన సీఎం చంద్రబాబు**

**నేడు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ**

కీలక రంగాల్లో సహకారం కోసం ఇటీవల ఏపీ ప్రభుత్వం, బిల్ గేట్స్ ఫౌండేషన్ మధ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నేడు కీలక పరిణామం చోటు చేసుకుంది. గేట్స్ ఫౌండేషన్ తో ఒప్పందం అమలుకు ఏపీ ప్రభుత్వం ఒక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ టాస్క్ ఫోర్స్ లో ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు, గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. సుపరిపాలన, వ్యవసాయంలో ఏఐ టెక్నాలజీ వినియోగం, వైద్య ఆరోగ్య రంగం, జీవన ప్రమాణాల పెంపుపై ఏపీ ప్రభుత్వం-గేట్స్ ఫౌండేషన్ మధ్య ఒప్పందం కుదిరింది. సీఎం చంద్రబాబు ఇటీవల ఢిల్లీలో మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ తో సమావేశమై అనేక అంశాలపై లోతుగా చర్చించారు.

## తెలంగాణకు 555 టీఎంసీలు కేటాయించినా ఏపీకి నష్టం ఉండదు

**బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణ ప్రభుత్వం వాదన**

హైదరాబాద్: కృష్ణా జలాల్లో తెలంగాణకు 555 టీఎంసీలు కేటాయించినా, ఏపీకి నష్టమేమీ ఉండదని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ స్పష్టం చేశారు. ఏపీ బేసిన్ బయట ప్రాంతాలకు కృష్ణా జలాలను ఏ మేరకు మళ్లిస్తోందని ట్రిబ్యునల్ చైర్మన్ జస్టిస్ బ్రిజేష్‌కుమార్ ప్రశ్నించగా.. ఉమ్మడి రాష్ట్రంలో అంతర్గత ఏర్పాటు ద్వారా 512 టీఎంసీలను ఏపీ వినియోగించుకుంటోందని వైద్యనాథన్ వివరించారు. ఇందులో ఇతర బేసిన్‌లకు 323 టీఎంసీలను మళ్లిస్తోందని, కృష్ణా బేసిన్‌లో 189 టీఎంసీలను మాత్రమే వినియోగిస్తోందని తెలిపారు. ఢిల్లీలో జస్టిస్ బ్రిజేష్‌కుమార్ అధ్యక్షతన జస్టిస్ రామ్మోహన్‌రెడ్డి, జస్టిస్ ఎస్.తాళపత్ర సభ్యులుగా ఉన్న ట్రిబ్యునల్ ఎదుట బుధవారం మూడోరోజు తన వాదనలు కొనసాగించారు.

**ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం**

ఏపీలో కృష్ణా డెల్టాకు డ్రెయిన్ల కింద 43.2 టీఎంసీలు, పోలవరం ప్రాజెక్టు నుంచి మళ్లించే 80 టీఎంసీల గోదావరి జలాలు అందుబాటులో ఉన్నాయని ట్రిబ్యునల్‌కు వైద్యనాథన్ వివరించారు. పోలవరం ప్రాజెక్టుకు దిగువన గోదావరిపై పట్టిసీమ ఎత్తిపోతలను ఏపీ నిర్మించిందని, 2015 నుంచి ఆ ఎత్తిపోతల ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలిస్తోందన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా ఏడాదిలో 100 టీఎంసీలను కృష్ణా డెల్టాకు తరలిస్తున్నారని చెప్పారు. కృష్ణా బేసిన్‌లో 2023%-%24లో తీవ్రమైన నీటి కొరత ఉందని, ఆ ఏడాది శ్రీశైలం ప్రాజెక్టులోకి కేవలం 145 టీఎంసీల ప్రవాహం మాత్రమే వచ్చిందన్నారు. అయినాసరే కృష్ణా డెల్టా కింద దాదాపు 125 టీఎంసీలను ఏపీ వినియోగించుకుందని వివరించారు. ఇందులో పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా తరలించిన జలాలే 40 టీఎంసీలన్నారు. ఏపీలోని ప్రాజెక్టులకు అదనపు నీటి వనరులు అందుబాటులో ఉన్నాయని.. అక్కడ ఆదా చేసిన నీటిని తెలంగాణలో బేసిన్‌లోని ప్రాజెక్టులకు కేటాయించాలని కోరారు.

**ఎస్ఆర్‌బీసీ, ఎస్ఎల్‌బీసీ ఒకేసారి చేపట్టినా...**

శ్రీశైలంఎడమ గట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ)ని నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలకు గ్రావిటీ ద్వారా 150 టీఎంసీలను అందించడానికి ప్రతిపాదించారన్నారు. కానీ.. ఈ పథకానికి నీటిని కేటాయించాలని కేడబ్ల్యూడీటీ%-%1 ఎదుట ఉమ్మడి రాష్ట్రం ఒత్తిడి చేయలేదని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర ప్రాంతంలో ఇతర బేసిన్‌లలోని ప్రాజెక్టులకు నీటిని తరలించేందుకు ప్రాధాన్యం ఇచ్చి%శీ%దన్నారు. శ్రీశైలం కుడి గట్టు కాలువ(ఎస్ఆర్‌బీసీ), ఎస్ఎల్‌బీసీలను 1980లో ఒకేసారి చేపట్టారని.. ఎస్ఎల్‌బీసీకి మిగులు జలాలుగా కేటాయించగా, ఎస్ఆర్‌బీసీకి 75 శాతం లభ్యత కింద నికర జలాలను ఉమ్మడి రాష్ట్రం కేటాయించిదని ట్రిబ్యునల్‌కు వివరించారు. కేడబ్ల్యూటీటీ%-%2 ఎదుట ఎస్ఆర్‌బీసీకి నికర జలాలను కేటాయించాలని కోరకుండా.. బేసిన్ బయటకు నీటిని తరలించే తెలుగుగంగ ప్రాజెక్టుకు నీటిని కేటాయించాలని ఉమ్మడి రాష్ట్రం ట్రిబ్యునల్‌పై ఒత్తిడి తెచ్చి%శీ%దని వివరించారు. కృష్ణా జలాలను రెండు రాష్ట్రాలకు పంపిణీ చేయడంపై బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ మూడు రోజుల విచారణ బుధవారం ముగిసింది. విచారణను ఏప్రిల్ 15%-%17కు ట్రిబ్యునల్ వాయిదా వేసింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున తుది వాదనలను వినగా, తదుపరి వాదనలను ఏప్రిల్ 15 నుంచి చేపట్టే విచారణలో వింటామని ట్రిబ్యునల్ పేర్కొంది.

# విద్యతోటనే ఉన్నత శిఖరాలు - ఎమ్మెల్యే జూలకంటి



జన సముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 27.విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించ వచ్చునని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం మాచర్ల రూరల్ మండలం అలుగురాజుపల్లి న్యూట్రన్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ 24వ వార్షికోత్సవ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జూలకంటి పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేను కళాశాల కార్యదర్శి జున్ను శ్రీనివాసరెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ.. మంచి క్రమశిక్షణ, నడవడితోనే చదవుల్లో, ఉన్నత ఉద్యోగాల్లో యువత రాణించగలరని వివరించారు. మిసైల్ మ్యాన్ అబ్దుల్ కలాం కన్న కలలను సాకారం చేసే దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని ఆయన కోరారు.దేశ చరిత్రలో సాంకేతిక విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతోందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 227 ఇంజనీరింగ్ కళాశాలలకు ఒకేసారి అనుమతులిచ్చి, 25 సంవత్సరాల క్రితమే నూతన శకానికి శ్రీకారం చుట్టారని ఆయన గుర్తు చేశారు. నూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల కూడా ఆనాడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన అనుమతితోనే ఏర్పాటైందని చెప్పారు. ఇంజనీరింగ్,ఐటి సెక్టార్లు ఈ ప్రపంచానికి ఎప్పటికీ అవసరమేనని, అడ్వాన్స్డ్ టెక్నాలజీని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. అలానే ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని, నిరుద్యోగ యువతకు 20 లక్షలు ఉద్యోగాల కల్పన దిశగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని వెల్లడించారు. ఆనాడు జగన్ రెడ్డి ప్రభుత్వం విద్యాసంస్థలకు పెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 4 వేల 287 వందల కోట్లను చెల్లించేందుకు నేడు అడుగులు పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఐటీ రంగంలో విస్తారమైన అవకాశాలు - అక్కిరెడ్డిప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగంలో విస్తారమైన అవకాశాలు ఉన్నాయని న్యూటన్ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి స్పష్టం చేశారు. అడ్వాన్స్డ్ సాఫ్ట్వేర్ కోర్సుల్లో శిక్షణ పొంది, ఆరు నెలల ఉద్యోగం సాధించవచ్చని విద్యార్థులకు వివరించారు. కష్టపడైనా ఇష్టంగా చదివితే.., మంచి ఉద్యోగాలు సాధించడమే కాకుండా, మీరే పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదుగుతారని భరోసా ఇచ్చారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, జూలకంటి అక్కిరెడ్డిలను ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో మాచర్ల రూరల్ మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

మార్చి , 27: రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గురువారం పోలవరం ప్రాజెక్ట్ లోని పలు విభాగాలలో పనుల ప్రగతిని పరిశీలించారు. గురువారం ఉదయం 12.10 ని. లకు పోలవరం చేరుకున్న ముఖ్యమంత్రి ముందుగా ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ నుండి పనుల ప్రగతిని పరిశీలించారు. పనుల ప్రగతిని జలవనరుల శాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ సూపెరింటెండెండింగ్ ఇంజనీర్ రెడ్డి రామచంద్రరావు, తదితరులు ముఖ్యమంత్రికి ప్రాజెక్ట్ పనుల ప్రగతిని ముఖ్యమంత్రి కి వివరించారు. అనంతరం అప్పర్ కాఫర్ డాం చేరుకొని, అక్కడ పనుల పురోగతిపై అధికారులు ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించి, వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్యాప్ - 1, డయాఫ్రమ్ వాల్ చేరుకొని అక్కడ పనుల పురోగతిపై అధికారులు ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించి, వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైబ్రో కంప్యాక్షన్ చేరుకొని అక్కడ పనుల పురోగతిపై అధికారులు ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించి, వివరాలను ఇంజనీరింగ్ అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. సిఎం వెంట జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్, రాష్ట్ర మంత్రులు డా. నిమ్మల రామానాయుడు, కొలుసు పార్ధసారధి, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ,శాసనసభ్యులు చిర్రి బాలరాజు, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), మద్దిపాటి వెంకటరాజు, పత్సమట్ల ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్, డా. కామినేని శ్రీనివాస్, సొంగా రోషన్ కుమార్, పితాని సత్యనారాయణ, జ్యోతుల నెహ్రూ, ఏలూరు రేంజి ఐజి జి.వి.జి. అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఏపీ ఏఎస్ సిపిసి చైర్మన్ పీతల సుజాత, ఏపి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ సిబ్బంది, ప్రభృతులు ఉన్నారు.

# మహిళా జర్నలిస్టుకు "వాసుపల్లి" చేయూత

### - జర్నలిస్టులకి ఇచ్చిన హామీలు నెరవేర్చండి

### - మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,మార్చ్27,

గత కొన్నిరోజులుగా అనారోగ్య కారణంగా ఇబ్బంది పడుతున్న వైజాగ్ ఫోకస్ రిపోర్టర్ జయశ్రీ మెడికల్ ఖర్చులకు రూ. 5000 మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ చేయూతన అందించారు. ఇటు దక్షిణ పేద ప్రజలతోపాటు పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటున్న వాసుపల్లి గణేష్ కుమార్ జర్నలిస్టుల కష్టనష్టాలలో సాయం మందిస్తున్నారు. తాను చేపడుతున్న సేవా కార్యక్రమంలో భాగంగా ఆసీలమెట్ట కార్యాలయంలో మహిళా జర్నలిస్టుకు సొంత నిధులతో రూ.5000లు నగదు అందజేశారు. శస్త్ర చికిత్సకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని వాసుపల్లి గణేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడిలో ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులకి తోడుగా ఉంటానన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు సెంట్లు స్థలం, హెల్త్ కార్డు లు, అక్రిడేషన్లు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదని వాసుపల్లి గణేష్ కుమార్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ విశాఖ జిల్లా సెకరెటరీ గురజాపు రవి, సౌత్ మహిళా ప్రెసిడెంట్ వాసుపల్లి బంగారమ్మ ,30 వార్డ్ అధ్యక్షులు దశమంతులు మాణిక్యాలరావు, 30వ వార్డ్ ఇన్చార్జ్ దశమంతుల చిన్ని ,పాత్రోజు అర్జున్ ప్రసాద్, వేణు,సాగర్, గంగళ రామరాజు, చింతకాయల వాసు, చేపల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ల ఆఫర్ ఉగాది సంబరాలతో

### మహిళా శక్తి చైర్మన్ : ఎదల్లా .అరుణారెడ్డి రెడ్డి









ముక్కా వారి పల్లి జన సముద్రం న్యూస్ మార్చ్ 27 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చెన్నై- హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం ప్రక్కన ఉన్న ప్రభుత్వ కెనరా బ్యాంక్ ప్రక్కన ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి ఆధ్వర్యంలో జాతీయ మహిళా శక్తి ఆర్గనైజేషన్ చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ మహిళా శక్తి ఆర్గనైజేషన్ చైర్మన్: ఏదల్లా. అరుణ రెడ్డి మహిళలు అభివృద్ధి పథంలో పయనించుటకు మహిళలు ప్రతి కుటుంబంలో వారి ఖాళీ సమయంలో వారి సొంత పనులు నిమిత్తం మరియు ఇతర పక్క వారి పనుల నిమిత్తం కుట్టు మిషన్ ద్వారా టైలరింగ్ చేస్తూ ప్రతి ఒక్క మహిళ వారి కుటుంబంతోనూ పక్కవారి కుటుంబాలతోనూ టైలరింగ్ చేస్తూ ఆర్థికంగా చిన్నచిన్న అవసరాలను కుటుంబీకుల పైన కుటుంబ యజమానుల పైన భారం వేయకుండా మహిళలు స్వయంగా స్వయంకృషితో టైలరింగ్ చేస్తూ వారి పనులు చేసుకుంటూ ఇతరులకు టైలరింగ్ ద్వారా నాణ్యంగా బట్టలు కుట్టించి కొద్దిపాటి అవసరాలకు స్వయంకృషితో కుటుంబానికి అండగా నిలుచుటకు ప్రతి ఒక్క మహిళ కృషి చేయాలని మహిళల అభివృద్ధి కొరకు ఉగాది మరియు శ్రీరామనవమి శుభాకాంక్షలు తో ఆఫర్ నందు కుట్టుమిషన్లు టైలరింగ్ కుట్టు మిషన్లు అందుబాటులో కలవని ప్రతి ఒక్క మహిళ ప్రతి ఒక్క ఇంటిలో టైలరింగ్ కుట్టు మిషన్ ఉండే విధంగా కుటుంబ యజమాని సహాయం తీసుకొని ప్రతి ఒక్క మహిళ టైలరింగ్ కుట్టు మిషన్ ఆఫర్ నందు పొందగలరని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలని జాతీయ మహిళా శక్తి ఆర్గనైజేషన్ చైర్మన్ ఎదల్లా. అరుణారెడ్డి ముక్క వారి పల్లె తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలో పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు.ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల లోపల జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం ,కెనరా బ్యాంక్, ప్రక్కన ముక్కా వారి పల్లె సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 9703105755, 7386101853, 8688069374 ,8501005384, 9440883354.

## ప్రవీణ్ పగడాల మృతి పై నిరసన తెలుపుతున్న పాస్టర్లు....చింతలపూడి లో




జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి 27ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర దర్యాప్తు చేసి నిజ నిజాలు తేల్చి దోషులను కఠినంగా శిక్షించాలని చింతలపూడి మండల పాస్టర్లు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా చింతలపూడి బోస్ బొమ్మ సెంటర్ లో నిరసన తెలిపారు.దైవ జనుడు పాస్టర్ ప్రవీణ్ హత్య జరిగినట్లు సంఘటన సూచిస్తుందని,దీని పై ప్రభుత్వం వేగ వంతమైన దర్యాప్తు చేపట్టేలా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పాస్టర్లు సువర్ణ రాజు,జాషువా,దయాకర్, స్పెయిన్స్ తదితరులు పాల్గొన్నారు



## విక్టరీ చిల్డ్రన్స్ స్కూల్ విద్యార్థికి నవోదయం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 28 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం మంగళవారం నాడు ప్రకటించినటువంటి జవహర్ నవోదయ ఎంట్రన్స్ ఫలితాల్లో.. విజయ కీర్తన ఎగరవేసిన, స్థానిక పగడాల పల్లెలోని.. "విక్టరీ చిల్డ్రన్స్ స్కూల్"... విద్యార్థి అహార నివేదిక్. శ్రీమతి రమాదేవి, శ్రీ సునీల్ కుమార్ కుమారుడైనటువంటి అహార నివేదిక్ రాష్ట్రస్థాయిలో 100 కి 91 మార్కులు సాధించి, జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మకమైనటువంటి జవహర్ నవోదయ స్కూలు నందు ఆరవ తరగతికి సీట్ సాధించారు. ఈ సందర్భంగా వారిని విక్టరీ చిల్డ్రన్స్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీ పద్మావతి మరియు సహచర ఉపాధ్యాయ బృందం అహర్ నివేదిక నీ అభినందించారు.. భవిష్యత్తులో ఇంకా బాగా చదివి జాతీయస్థాయిలో పేరు ప్రతిష్టలు సంపాదించాలని ఆశీర్వదించారు..



## తిరునాల ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే జూలకంటి

జన సముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 27. పలనాటి ఇలవేల్పు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ ఏర్పాట్లను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం పరిశీలించారు. ఆలయ లోపల నూతనంగా నిర్మిస్తున్న యాగశాలను, వాహనశాలన పరిశీలించారు. అలానే కల్యాణ మండపం, వీరభద్రుడి స్వామి ఆలయం,స్వామి వారి రథాన్ని పరిశీలిస్తూ కలయతిరిగారు. అనంతరం స్వామి వారి రథోత్స వానికి సంబందించిన మాడ వీధుల్లో నెలకొన్న అడ్డంకులను పరిశీలించి, అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేటసన్నిగండ్ల ఉప సర్పంచ్ గా రాజేశ్వరి ఏకగ్రీవం

జనసముద్రం న్యూస్ కారంపూడి, మార్చి 27.

పల్నాడు జిల్లా కారంపూడి మండలంలోని పేటసన్నిగండ్ల గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఎన్నికల అధికారి నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించారు 10వ వార్డు సభ్యురాలు తోడేటి రాజేశ్వరిని గ్రామంలో పలు వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉప సర్పంచ్ పదవిని కూటమి ప్రభుత్వం కైవసం చేసుకుంది. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్ఐ వాసు పోలీస్ సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎన్నికైన సభ్యురాలుకు ఎన్నికల అధికారి నాగేశ్వరావు ధ్రువీకరణ పత్రం అందజేసి.. ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు.





## సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రం న్యూస్, మార్చి 27 , వెల్దుర్తి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం పంపిణీ చేశారు. బాధ్యత కుటుంబ సభ్యులకు 48.80 లక్షల నగదును చెక్కుల రూపంలో అందజేశారు ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ సీఎం సహా నిధి పేదల పాలిట సంజీవని అని అన్నారు.



## వెల్దుర్తి లో టీడీపీ జెండా దిమ్మె ఏర్పాటు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, మార్చి 27, వెల్దుర్తి .పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని మండల కేంద్రమైన వెల్దుర్తి లోని ఆర్టీసి బస్టాండ్ పక్కన టిడిపి జెండా దిమ్మె నూతనంగా నిర్మించేందుకు అవసరమైన స్థలాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వార్డులో పార్టీ జెండా దిమ్మెలను నిర్మించాలని టీడీపీ పార్టీ అధిష్టానం పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఈ నెల 29న వెల్దుర్తి మండల కేంద్రంలో జెండా దిమ్మెలు నిర్మాణానికి స్థానిక టీడీపీ కేడర్ సన్నద్ధమవుతుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట వెల్దుర్తి మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





## చింతపల్లి ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఉన్నం మాధవి

### ఉప సర్పంచ్ పదవిని కైవసం చేసుకున్న కూటమి ప్రభుత్వం

జనసముద్రంన్యూస్, మార్చి 27, కారంపూడి. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం లోని చింతపల్లి ఉప సర్పంచ్ ఎన్నిక హౌసింగ్ ఏఈ, ఎన్నికల అధికారి ఎన్నిక షేక్. నహీర్ హుదీన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. చింతపల్లి ఉప సర్పంచ్ గా ఉన్నం మాధవి ఎన్నికయ్యారు. చింతపల్లి 8వ వార్డు మెంబర్ అయిన మాధవి నామినేషన్ దాఖలు చేశారు. వేరే వాళ్లు ఎవరూ నామినేషన్ దాఖలు చేయకపోవడంతో రిటర్నింగ్ అధికారి షేక్. నహీర్ హుదీన్ ఆమె ఉప సర్పంచ్ గా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు ఉప సర్పంచ్ గా ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చింతపల్లి గ్రామ అభివృద్ధికి ముందుంటానని గ్రామ ప్రజలకు భరోసా కల్పించారు. గ్రామంలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పంగులూరి. అంజయ్య, ఉన్నం. లక్ష్మీనారాయణ, ఉన్నం మల్లికార్జునరావు , పలు వార్డ్ నెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గారితో 'పొదెం' భేటీ

### పార్టీ పురోగతిపై చర్చ.



జనసముద్రం న్యూస్ మార్చ్ 27 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ శాసనసభ్యులు 'శ్రీపొదెం' వీరయ్య ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ గారితో న్యూఢిల్లీలోని ఏఐసీసీ పంచాయతీరాజ్ సంఘటన కార్యాలయంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా 2018 నుంచి జిల్లాలో నెలకొన్న పరిస్థితులు, 2023 ఎన్నికల తర్వాత జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పొలిటికల్ సినారియో పై చర్చించారు.పార్టీ పటిష్ట అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ఇతర కార్యకలాపాలపై కూడా కులంకషంగా చర్చించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు చర్యలు తీసు కుంటానని, పార్టీ నాయకులు కార్యకర్తలకు తగిన గుర్తింపు త్వరలోనే లభిస్తుందని ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారని 'పొదెం' వెల్లడించారు.




## దనకుంట పై విచారణ చేపట్టాలని ఎమ్మార్వో కు ఫిర్యాదు

జనసముద్రం న్యూస్ మార్చి 27: డిండి :-

నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని గ్రామ శివారులో గల ధనకుంట ఆక్రమణ పై విచారణ చేపట్టాలని కోరుతూ డిండికి చెందిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు బల్మూల ప్రేమ్ కుమార్ గురువారం తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు.(29.19) ఎకరాలు గల ధనకుంటను కొందరు ఈమధ్య ధ్వంసం చేసి ఆక్రమించుకొని,రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని తక్షణమే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని,రైతులకు సాగు,తాగు నీటికి ఆధారమయ్యే ధనకుంటను కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా లింగంగుంట్ల.రాములు.

**నియామక పత్రం అందుకుంటున్న రాములు.**

**2.ఉపాధ్యాక్ష ఎన్నికకు హాజరైన సభ్యులు.**

**లాటరీలో పదవి కైవసం చేసుకున్న వైసీపి..**

జనసముద్రం న్యూస్,మార్చి 27 పుల్లల చెరువు.మండల పరిషత్ ఉపాధ్యక్షునిగా మల్లపాలెం ఎంపిటిసి లింగంగుంట్ల.రాములు ఎన్నికయ్యారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ ఉపాధ్యక్ష ఎన్నికలో లాటరీ లో ఆ పదవిని వైసిపి తన ఖాతాలో వేసుకోంది.గతంలో మండల పరిషత్ లో వైసిపి కి పదకొండు,టిడిపికి నలుగురు సభ్యులున్నారు.ఇటీవల శతకొడు ఎంపిటిసి,ఎంపిపి కందుల.వెంకటయ్య టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. దీంతో టిడిపికి ఐదుగురు సభ్యులున్నారు.ముటుకు ల,ఇసుక త్రిపురవరం ఎంపిటిసి సభ్యురాళ్లు టిడిపి కి జైకొట్టడంతో టిడిపి సంఖ్యా బలం ఏడు కు పెరిగింది.వైసిపి కి ఎనిమిది మంది ఉన్నారు.కానీ మండల పరిషత్ ఉపాధ్యక్ష ఎన్నికకు వైసిపి కి చెందిన గంగవరం ఎంపిటిసి కోట్ల.నరసమ్మ హాజరుకాకపోవడం తో ఏడుగురు సభ్యులు,టిడిపి తరపున ఏడుగురు సభ్యులు హాజరయ్యారు.దీంతో ఇరు పార్టీల బలాబలాలు సమానంగా ఉండడంతో ఎన్నికల అధికారి,జిల్లా అగ్రి ట్రైడ్ మార్కెటింగ్ అధికారి కె.వి.ఎన్ ఉపేంద్రకుమార్ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు లాటరీ నిర్వహించారు. ఉపాధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన మల్లపాలెం ఎంపిటిసి లింగంగుంట్ల.రాములు,నాయుడుపాలెం ఎంపిటిసి పెద్దిటి.నాగభూషనమ్మ పేర్లతో ఒక్కొక్కరికి ఐదు చీటీలలో వారి పేర్లురాసి,ఇరు వర్గాల సమ్మతితో లాటరీ తీయగా లింగంగుంట్ల.రాములు పేరు రావడంతో ఉపాధ్యక్ష పదవి కి రాములు ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఎంపిటిసి లింగంగుంట్ల.రాములుకు



ఎన్నికల అధికారి ఉపేంద్ర కుమార్ నియామకపత్రాన్ని అందజేసి,రాములు తో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ ఎన్నికకు పోలీస్ శాఖ గట్టి భద్రతా ఏర్పాట్లను చేసింది.పోలీసులు ఎన్నికల కేంద్రం వద్ద సిసి కెమెరాలను ఏర్పాటుచేశారు. 50 మంది పోలీసులను నియమించారు. 144 సెక్షన్ విధించారు.ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే లోపలికి అనుమతించారు.మార్కాపురం డిఎస్పీ పర్యవేక్షణలో,ఎర్రగొండపాలెం సిఐ ప్రభాకరరావు,ఎస్సై సంపత్ కుమార్ ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.పోలీసు పహారా మధ్య ఎలాంటి గొడవలు లేకుండా ఉపాధ్యక్ష ఎన్నిక ప్రశాంతంగా జరిగింది ఈ ఎన్నిక కార్యక్రమంలో ఎంపిడివో వసంతరావు నాయక్,కార్యాలయ ఏవో మరియదాసు, ఈవోఆర్డీ శ్రీనివాసులు పాల్గొన్నారు.



## చింతలపూడి నగర పంచాయతీ ఎన్నికల్లో జనసేన పార్టీ బలంగా ఉంటుంది

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి27

చింతలపూడి పట్టణంలో వి కే యం హాలు లో సమావేశం జరిగింది చింతలపూడి మండల అధ్యక్షులు చీదరాల మధుబాబు ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ మేక ఈశ్వరయ్య హాజరవడం జరిగింది కార్యక్రమంలో చింతలపూడి పట్టణ జనసేన పార్టీ ముఖ్య నాయకులు జనసైనికులు వీర మహిళలు హాజరవడం జరిగింది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రానున్న రోజుల్లో చింతలపూడి నగర పంచాయతీలో జనసేన పార్టీ మరింత బలోపేతం చేయాలని అన్ని వార్డుల్లో ఇన్చార్జిలని నియమించుకోవాలని రానున్న నగర పంచాయతీ ఎలక్షన్లో జనసేన పార్టీ బలంగా నిలబడాలని ప్రజల తరపున సమస్యల పట్ల నిలబడాలని చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ మేక ఈశ్వరయ్య సూచించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క జనసేన పార్టీ నాయకులకి జన సైనికులకి వీర మహిళలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు

## అధిక రుసుములు వసూలు చేస్తున్న మీ సేవ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

### ఐక్య విద్యార్థి సంఘాలు



జనసముద్రం మంచిర్యాల అధిక రుసుములు వసూలు చేస్తున్న మీ సేవా లపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్,పూరెళ్ల నితీష్ లు మాట్లాడుతూ మీ సేవ ల ద్వారా ప్రజలకి అందిస్తున్న సేవలకీ సంబందించి జిల్లాలోని మీ సేవ నిర్వాహకులు క్యాస్ట్,ఇన్కమ్ సర్టిఫికెట్ లాంటి సేవలకు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అదనంగా 15రూపాయలు,ఇతర రెవెన్యూ,పౌర సేవలకి 50రూపాయాల నుండి 300రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తూ ప్రజల జేబులకి చిలులుపెడుతున్నారు.దీనికి తోడు రెవెన్యూ అధికారులు కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ కొరకు ప్రజలు పూర్వపు కుల ధ్రువీకరణ పత్రం జిరాక్స్ జతపరుస్తున్న అదనంగా 200 నుండి 300రూపాయలు ఖర్చు అయ్యే విదంగా అడ్వకేట్ నోటరీ సెల్ఫ్ అఫిడవిట్ జతపరచాలని లేదంటే సంతకాలు చేయమని అమాయక ప్రజల జేబులకి చిల్లు పెడుతున్నారు.కాబట్టి అధికంగా రుసుములు వసూలు చేస్తున్న మీ సేవ కేంద్రాల యజమానులపై చర్యలు తీస్కొని.కుల ధ్రువీకరణ పత్రం కొరకు అడ్వకేట్ నోటరీ పెట్టాలని ఇబ్బందికి గురి చేస్తున్న రెవెన్యూ అధికారులకు తగు సూచనలు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ని కోరడం జరిగింది.



## భువనగిరి డీసీపీ ఆకాంక్ష యాదవ్ ని సన్మానించిన ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నాయకులు

**గ్రామాల్లో స్థానిక సంస్థల ఎలక్షన్ ఉన్నందున పోలీస్ ఏర్పాటు చేయాలని కోరారు**

**-పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్**

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.27)

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన డిసిపి ఆకాంక్ష యాదవ్ ని డిసిపి ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన బట్టు రామచంద్రయ్య,కొడాలి వెంకటేష్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ అగ్రవర్ణ పేదలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని,త్వరలో ఎలక్షన్స్ ఉన్నందున రాజకీయ ఒత్తిళ్లకు లోనవుతున్న గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డాల్ఫిన్ హోటల్ స్వర్ణగిరి రోడ్డు క్రాస్ వద్ద ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాటు చేయాలని మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని కోరారు.ఈ సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య,సామాజికవేత్త కొడారి వెంకటేష్,ఎడ్ల మహాలింగం, శరత్ యాదవ్,ధనంజన్న,వట్టెం మధు,సాయిరాం శంకర్,వంశీ, హరికృష్ణ గౌడ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుల తేదీ ని పొడిగించాలి

**తాసిల్దార్ కార్యాలయంలో సాంకేతిక లోపం ఉందంటు ధ్రువీకరణ పత్రాల ఆలస్యం**

**కులము ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో యువత దరఖాస్తు**

**తాసిల్దార్ కార్యాలయంలో పని భారంతో ఆలస్యం**

జనసముద్రం న్యూస్ హన్మకొండ మార్చి 27:



ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంల దరఖాస్తులు ఐదో తేదీ వరకు మాత్రమే ఉండడంతో కులము ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో యువత దరఖాస్తు చేసుకున్నారు తాసిల్దార్ కార్యాలయంలో పని భారంతో ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువు తేదీని పొడిగించాలి అన్నారు రేషన్ కార్డు లేని యువత ఆందోళన చెందుతున్నారు కావున వారికీ అవకాశం కల్పించాలి గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎంపిక కాబడిన లబ్ధిదారులకు ఇప్పటివరకు నిధులు మంజూరు కాలేదు తక్షణమే వారికి నిధులు మంజూరు చేసి యూనిట్లు గ్రౌండింగ్ చేసి రాష్ట్ర వార్షిక బడ్జెట్లో నిధుల కేటాయింపులు కాగితాలకే పరిమితమయ్యాయి పరిమితం కాకుండా ప్రభుత్వం సిద్ధ శుద్ధితో నిధులు మంజూరు చేసి బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలంటూ బ్యాంకు లింకేజీ వలన బీసీ ఎస్సీ ఎస్టీ యువకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు ప్రభుత్వం సమస్యను గుర్తించి కార్పొరేషన్ల ద్వారా నిధులు మంజూరు చేసి ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా ఎర్రోళ్ల రాజు అన్నారు

# ఔదార్యం చాటుతున్న ఏ.వి.రావు


**- పేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్లు**

**- ఉచితంగా హిందీ, ఇంగ్లీష్ భాషలపై శిక్షణ**

**- సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న వైనం**



జన సముద్రం న్యూస్ భద్రాచలం, మార్చి 27: ఒక మనిషి బ్రతికేందుకు చదువు ఎంత అవసరమో, ప్రస్తుత సమాజంలో విద్యావంతులు కూడా వివిధ ప్రాంతాల్లో ఉద్యోగం చేసేందుకు, అక్కడ జీవించేందుకు భాష కూడా అంతే ముఖ్యమని చెప్పవచ్చు. ఏజన్సీ ప్రాంతంలో పలువురు విద్యార్థులతో పాటు ఉద్యోగస్తులు, పలువురు ప్రముఖులకు కూడా హిందీ, ఇంగ్లీష్ భాషలు నేర్పిస్తూ ఎవరైనా అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేస్తున్నారు తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలానికి చెందిన అర్థ వెంకటేశ్వరరావు (ఏ.వి.రావు). అంబేద్కర్ భావజాలం కలిగిన ఆయన ప్రతి ఒక్కరి అభివృద్ధికి తన వంతుగా ఏదైనా చేయాలనే తలంపుతో ఇంటి వద్దనే పలువురు పేద పిల్లలకు ఉచితంగా ట్యూషన్లు చెబుతున్నారు. ఉచితంగా హిందీ, ఇంగ్లీష్ భాషలను నేర్పిస్తున్నారు. సమాజం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తున్న ఏ.వి.రావుకు భద్రాచలానికి చెందిన ప్రముఖులు పాకాల దుర్గా ప్రసాద్, డా.ఎస్.ఎల్.కాంతారావు, టిఎన్జీవోస్ నాయకులు చల్లగుల్ల నాగేశ్వరరావు, డా. సోమయ్య తదితరులు సహాయ, సహకారాలు అందిస్తున్నట్లు తెలుస్తోంది. విద్యార్థులు గానీ, ఉద్యోగస్తులు గానీ ఏజన్సీ ప్రాంతం నుండి దేశం, ప్రపంచంలో ఏ మూలకు వెళ్ళినా భాష సమస్య కాకూడదనే ఉద్దేశంతోనే తాను ఆసక్తి గల వారికి ఉ చితంగా హిందీ, ఇంగ్లీష్ భాషలపై శిక్షణ ఇస్తున్నట్లు ఏ.వి.రావు స్పష్టం చేస్తున్నారు. ఇంకా సేవా భావం కలిగిన పెద్దలు తనకు సహకరిస్తే పేద పిల్లలకు ఉచితంగా ట్యూషన్లు చెప్పడంతో పాటు హిందీ, ఇంగ్లీష్ భాషలలో శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఏ.వి.రావు అభిప్రాయ పడుతున్నారు.



## జడల యశిల్ గౌడ్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో ముస్లింలకు రంజాన్ కిట్ల పంపిణీ

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.27) జనసముద్రం న్యూస్ భువనగిరి:-పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం కుటుంబాలకు సామాజిక వేత్త,బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు జెవైజి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ సహకారంతో భువనగిరి మండలం ముత్తిరెడ్డి గూడెం,బస్వాపూర్ గ్రామాల్లో మాజీ గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకుల కిట్లను అందజేసేందుకు సహకరించిన జడల యశిల్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపిన మైనారిటీ లు.వారు ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమం చేయాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు,మాజీ వార్డు సభ్యులు,గ్రామస్తులు,ముస్లిం మత పెద్దలు,మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# రంగస్థల నాటక దినోత్సవ సంబరాలు

## కళాకారులకు ప్రభుత్వాలు అండగా ఉండాలి: రాజ్ కుమార్



చిగురుమామిడిజనసముద్రం న్యూస్ మార్చి 27: ప్రపంచ రంగస్థల నాటక దినోత్సవం సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల అసోసియేషన్ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నాటక దినోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి టెంకాయ కొట్టి మిఠాయిలు పంచుకున్నారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చందబోయిన పరశురాములు, మండల ప్రధాన కార్యదర్శి రాధారపు సంపత్, కోశాధికారి బింగి లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి కుతాడి కొమురయ్య, ప్రచార కార్యదర్శి మల్లం శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు పెనుకుల తిరుపతి, మోర వెంకటమల్లు, మల్లం బాలయ్య, గందె రాములు, నిలుగొండ కిషన్, చొప్పదండి సుధాకర్, మల్లం నరసయ్య, కనపర్తి బ్రహ్మానందచారి, అనువోజు బాలకృష్ణమాచారి, రాములు, లచ్చయ్య, శ్రీనివాస్, రాజయ్య, తిరుపతిలు పాల్గొన్నారుమండల అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను ఇతిహాసాలను మంచి చెడులను వేషధారణతోని పద్య, గద్యలతో కళ్ళకు కట్టినట్టు చూపుతూ ప్రజలను మంచి మార్గంలో జీవన మనుగడలో ముందు ఉంచడమే కాకుండా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించిన ఈ కళాకారులను ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు చేస్తూ వారికి కావలసిన మేకప్ సామాగ్రి, వాయిద్య పరికరాలు, సౌండ్ సిస్టంను అందిస్తూ 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క కళాకారునికి 5000 రూపాయల పింఛన్ ను మంజూరు చేయాలని ప్రతి మండల కేంద్రంలో కమిటీ హాల్ ను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతు తద్వారా కళాకారులు మరెన్నో సంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలు ప్రజల్లోకి తీసుకెళ్తూ మంచి సమాజ మనగాడకై ముందుంటారని తెలిపారు

# అర్ధాంతరంగా ఆగిపోయిన మూసి బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలి

## బడ్జెట్ సమావేశాల్లో నిధులు మంజూరు చేయాలి

## - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి







యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.27)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రుద్రవెల్లి - జూలూరు మధ్యన అర్ధాంతరంగా ఆగిపోయిన మూసి బ్రిడ్జి పనులకు జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిధులు మంజూరు చేసి వెంటనే పనులు పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం రోజున సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా రుద్రవెల్లి - జూలూరు మధ్యన అర్ధాంతరంగా ఆగిపోయిన బ్రిడ్జి పనుల వద్ద నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ఏడు,ఎనిమిది సంవత్సరాల క్రితం మొదటిసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ సమయంలో బీబీనగర్ నుండి పోచంపల్లి వరకు వెళ్లే ప్రధాన రహదారిని వెడల్పు చేసే పనిలో భాగంగా రుద్రవెల్లి - జూలూరు మధ్యన మూసీ నదిపై బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన జరిపి కొన్ని పిల్లర్స్ వరకు మాత్రమే పనులు చేసి అర్ధాంతరంగా పనులు ఆపేశారని అన్నారు.భారీ వర్షాలు కురిసినప్పుడు మూసీ ప్రవాహం ఎక్కువైన సందర్భంలో ప్రస్తుతం ఉన్న లో-లెవెల్ బ్రిడ్జి పై మూసీ నీళ్లు ధాటిగా వెళ్లడంతో బీబీనగర్ నుండి పోచంపల్లి వెళ్లేటువంటి ప్రయాణికులు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారని,రాకపోకలు పూర్తిగా బంద్ కావడంతో పది,పదిహేను కిలోమీటర్లు చుట్టూ తిరిగి గమ్యస్థానాలకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిపోయినా నేటికీ ఇట్టి బ్రిడ్జి పనులను పట్టించుకోలేదని అన్నారు.ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తగినన్ని నిధులు మంజూరు చేసి సత్వరమే బ్రిడ్జి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ ఉమర్,మండల కమిటీ సభ్యులు మేకల బాబు,నాయకులు సిలువేరు రమేష్,మేకల వెంకటేశం, మన్నె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘాల విలీన సభను జయప్రదం చేయండి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చి 27

మహబూబాబాద్ జిల్లాలో ఏప్రిల్ 1నన మహబూబాబాద్ లో జరుగు ఐ ఎఫ్ టి యు అనుబంధం రెండు భవన నిర్మాణం కార్మిక సంఘాల విలీనసభను జయప్రదం చేయాలని తెలంగాణ భవన నిర్మాణం కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాదంశెట్టి నాగేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ బట్టు అంజయ్య భవన్ భవన నిర్మాణం కార్మిక సంఘాల నాయకులు ఎండి జబ్బర్, పులిగిల్ల బాలమల్లు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతునిత్యం కార్మికులు గొవాలపై నిలబడి పని చెయ్యడం వలన మోకాళ్ళ నొప్పులు నడుం నొప్పులతో బాధపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయాలని ప్రైవేటు సంస్థలు లకు అప్పగిచ్చోద్దు 50సంవత్సరాల వయసు దాటిన నిర్మాణ కార్మికులకు నెలకు 6 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పని ప్రదేశంలో కార్మికుడు ప్రమాదంలో చనిపోతే ఇరవైఐదు లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి అంగవైకల్యానికి గురైనట్లయితే పది లక్షలు ఇవ్వాలనిసహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, పక్కా గృహాలు, రేషన్ కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ



కార్యక్రమంలోఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వత కోటేష్ శివ్వారపు శ్రీధర్ ఐఎఫ్టియు జిల్లా నాయకులు హలావత్ లింగ్యా, భూక్యా రాము , కట్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# డ్రైనేజీ నీరు చెరువులో కలపడం అమానుషం

## ఇచ్చిన హామీల అమలులో విఫలమైన ఎమ్మెల్యే కుంభం

## -బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.27)

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-ఎన్నికల ముందు బీబీనగర్ చెరువుని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతానని,చెరువులో కలుస్తున్నటువంటి డ్రైనేజీ మురుగు కాలువను దారి మళ్లించే కార్యక్రమం చేపడతానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండేళ్ల కాలం గడుస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలు అమలు పరచడంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్ విమర్శించారు.బీబీనగర్ చెరువులో కలుస్తున్న మురుగునీరు కాలువను అరికట్టడంలో ఘోరంగా విఫలమైన ప్రభుత్వ పనితీరును నిరసిస్తూ గురువారం రోజున బిఆర్ఎస్ పార్టీ బీబీనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు గోలి సంతోష రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెరువులో కలుస్తున్న మురుగునీటి కాలువలను పరిశీలించారు.తదనంతరం బీబీనగర్ గ్రామంలో పాదయాత్ర చేసి డ్రైనేజీ డైవర్షన్ కొరకు నిధులు సాధించడంలో ఎమ్మెల్యే వైఫల్యాన్ని ప్రజలకు వివరించారు.గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చుట్టూ ఇరవై గ్రామాలకు భూగర్భ జలాలు అందిస్తూ వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్న బీబీనగర్ పెద్ద చెరువును కాలుష్యం భారీ నుండి కాపాడడంలో ఎమ్మెల్యే బాధ్యతారహితంగా ప్రవర్తించడాన్ని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు.ఎమ్మెల్యే వలిగొండ మండల అభివృద్ధి పట్ల కనబరుస్తున్న శ్రద్ధ బీబీనగర్ ప్రజల ఆరోగ్యం పట్ల ఎందుకు శ్రద్ధ వహించడం లేదని వారు ప్రశ్నించారు.బీబీనగర్ గ్రామ మురుగునీటి కాలువలను చెరువులో కలవకుండా డైవర్షన్ చేయడానికి నిధులు కేటాయించాలని,చెరువును కాలుష్యం నుండి కాపాడాలనివివిధ స్థాయి అధికారులకు,ఎమ్మెల్యేకి అనేకసార్లు



పిటిషన్లు ఇచ్చినప్పటికీ చలనం లేకపోవడం శోచనీయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.బీబీనగర్ చెరువు కాలుష్యంతో చేపలు చనిపోవడం వల్ల వందలాది మత్స్యకార కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే ప్రమాదం ఉందని వారు అన్నారు.పర్యావరణ నిబంధనలు తుంగలో తొక్కి,వాల్టా చట్టం -2002 గాలికి వదిలేసి బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్న భువనగిరి ఎమ్మెల్యే,కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును వారు ఈ సందర్భంగా తీవ్రంగా దుయ్యబడ్డారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒక్క అభివృద్ధి పని జరగలేదని వారు విమర్శించారు. బీబీనగర్,రంగాపురం,ఎయిమ్స్ మరియు జైనపల్లి గ్రామాల నుండి మురుగునీరు బీబీనగర్ చెరువులో కలుస్తున్నందున బీబీనగర్ మరో ఉప్పల్ చెరువుల మారే ప్రమాదం ఉన్నదని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.బీబీనగర్ చెరువు లేకుండా చేయాలనే కొందరు స్వార్ధ భూ కబ్జాకోర్ల పన్నాగాలను బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా అడ్డుకుంటుందని పిట్టల అశోక్ సందర్భంగా హెచ్చరించారు.బీబీనగర్ చెరువు కాలుష్యాన్ని అరికట్టడానికి వెంటనే తగిన నిధులు కేటాయించి డైవర్షన్ కాలువలను నిర్మించాలని,హామీ ఇచ్చిన విధంగా బీబీనగర్ పెద్ద చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుటకు తగిన నిధులు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని లేనిపక్షంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి తదుపరి బీబీనగర్ పర్యటనను బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా అడ్డుకుంటుందని వారు ఈ సందర్భంగా





హెచ్చరించారు.ప్రజా ఆందోళనలు,నిరసన కార్యక్రమాలతో ప్రభుత్వం మెడలు వంచి బీబీనగర్ పెద్ద చెరువుకు పూర్వ వైభవం తీసుకురావడానికి,ఇక్కడి పర్యావరణాన్ని కాపాడడానికి బిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెంగల వెంకట కిషన్ రావు,మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటుపల్లి లక్ష్మీనారాయణ,ఎర్రోళ్ల కృష్ణ, దేవరకొండ శ్రీనివాస్,కట్ట నరేష్,చింతపట్ల నరహరి, వంగరి పరాకుశం,కుశంగల మురళి,బోయిన్ కృష్ణ,పంజాల ఈశ్వర్ గౌడ్, పొట్ట శ్రీనివాస్, పేరాబోయిన నరేష్,మర్రి శ్రీకాంత్, ముత్తోజు అశోక్ చారి,సోం శ్రీనివాస్ రెడ్డి,మైనార్టీ నాయ కులు మహమ్మద్ హుస్సేన్, మహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# బీఎస్పీ మండల అధ్యక్షుడిగా ఎనగందుల శ్రావణ్ కుమార్ నియామకం.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపు

## బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్



చిగురుమామిడి జనసముద్రం న్యూస్ మార్చి 27:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులుగా మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన ఎనగందుల శ్రవణ్ కుమార్ ను గురువారం నియమించినట్లు బిఎస్పి పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు.శ్రావణ్ కుమార్ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని చెప్పారు.ఈ సందర్భంగా చిగురుమామిడి మండల ఎంపీటీసీ,జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికలలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.బీఎస్పీ పార్టీ ఎప్పుడు బహుజనల కొరకు వారి ఆర్థిక సామాజిక హక్కుల కొరకు కొట్లాడే పార్టీ అని,బీఎస్పీ పార్టీలో యువత పెద్ద ఎత్తున చేరాలని పార్టీ ఇన్చార్జి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకన్న, నియోజకవర్గ అధ్యక్షులు వెలుపల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్, సీనియర్ నాయకులు మారెపల్లి సుధాకర్, హనుమంతు,బోయిని బాబు,చిగురుమామిడి మండల మహిళా నాయకులు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.





# ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలు అందజేసిన మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.27)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలోని రాయరావుపేట గ్రామంలోని ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సుధాకర్ అన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ కానుకలను మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్ గురువారం రోజున అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల సుదర్శన్,స్వామి,ఎండి షరీఫ్,చోటే మియా తదితరులు ఉన్నారు.



# చీమలకొండూరు నుండి ముస్త్యాలపల్లి వరకు అదేవిధంగా చీమలకొండూరు నుండి చొల్లేరు వరకు బీటీ రోడ్లు నిర్మాణం చేయాలి

## -సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.27)

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం చీమలకొండూరు నుండి ముస్త్యాలపల్లి వరకు అదేవిధంగా చీమలకొండూరు నుండి చొల్లేరు వరకు బీటీ రోడ్లు మరియు చీమల కొండూరు నుండి మోటకొండూరు వరకు రోడ్డు నిర్మాణం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం రోజున సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా పై రెండు రోడ్లను పరిశీలించి అంజయ్య మాట్లాడుతూ చీమలకొండూరు నుండి ముస్త్యాలపల్లి వరకు వీటి రోడ్డు నిర్మాణం కోసం గత ఎమ్మెల్యే,ప్రస్తుత ఎమ్మెల్యే ఇద్దరు శంకుస్థాపనలు చేసినప్పటికీ నేటికీ పనులు ప్రారంభం కాలేదని అన్నారు.1990లో అప్పటి ప్రభుత్వం 252 సర్వే నెంబర్లు 36 మంది లబ్ధిదారులకు రెండు ఎకరాల భూమి కొనుగోలు చేసి ఇంటి స్థలాల కోసం పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిందన్నారు.కానీ నేటికీ స్థలాలను అప్పజెప్పలేదని అన్నారు.వెంటనే ఇట్టి స్థలాలను అప్పజెప్పి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి పేదలకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామంలో మంచినీటి సమస్య,వీధిలైట్లు,దోమల మందు,సిసి రోడ్లు,డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు.ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు 30 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు.చీమలకొండూరు బస్ స్టాప్ దగ్గర అన్ని డిపోల బస్సులు ఆపాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు,నాయకులు రావుల పోచయ్య, మాదాను బల్తరాజు,రచ్చ ఆంజనేయులు,భువనగిరి రాజు,ములుగు రాములు, ఎలిమినేటి ఐలయ్య,పల్లెర్ల లాలయ్య, అనిల్, అంజయ్య,నారికడపు శంకరయ్య,వడ్డే బోయిన మురళి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి కృతజ్ఞతలు

**యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ శనిగరపు సాహు**



జనసముద్రం న్యూస్ హన్మకొండ మార్చి 27:
హుస్నాబాద్ కి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేస్తూ జీవో నెంబర్ 18 ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా ఇందుకుగాను 44. 12 కోట్ల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కకిరాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల తరుపునప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ శనిగరపు సాహు అన్నారు ఈ సందర్భంగా సాహు మాట్లాడుతూ స్వరాష్ట్ర ఏర్పాటు నుంచి వ్యవసాయ రంగానికి నీరు, విద్య రంగాన్ని, అభివృద్ధిలో చేసిన దాఖలు లేవని అని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్య ,వైద్యము, ఉద్యోగం కల్పించాలనే లక్ష్యంతో నూతన ప్రభుత్వంగా ఏర్పడిన సంవత్సరాలలోపు 59000 ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అన్నారు ప్రజలకు ఇచ్చినటువంటి ప్రతి హామీని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని పేర్కొన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హుస్నాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు గా గెలిచిన తర్వాత విద్యా సంస్థలు కోహెడలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఇప్పటికే శంకుస్థాపన చేయడమైందని అన్నారు భీమదేవరపల్లి మండలంలో నవోదయ స్కూల్ ప్రపోజల్ లో ఉందని ఎల్కతుర్తి మండలంలో ట్రిపుల్ఐటీ అక్కన్నపేట, భీమదేవరపల్లి మండలంలో ఇండస్ట్రియల్ పార్క్ నెలకొల్పుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మంత్రి కోట నుండి సిసి రోడ్లు డ్రైనేజ్ నిర్మాణాలకు సంఘ భవనాలకు అభివృద్ధి లక్ష్యంగా నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు ఎల్కతుర్తి మండల కేంద్రంలో లో త్రిబుల్ఐటీ విద్య సంస్థ నెలకొల్పడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని మరియు ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు జరుగుతున్నప్పటికీ తదితర ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణాలకు ప్రపోజల్ లో ఉన్నాయని అన్నారు అదేవిధంగా హుస్నాబాద్ నియోజ కవర్గానికి శాతవాహన యూనివర్సిటీ అనుబంధంతో ఇంజ నీరింగ్ కళాశాల హుస్నాబాద్ నియోజకవర్గంలో నెల కొల్పడం చాలా హర్షించదగ్గ విషయమని ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు కోసం కృషిచేసిన రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ప్రత్యేక శు భాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు.

# జాతీయ సమైక్యతతోనే ప్రపంచశాంతి

## - జాతీయ సమైక్యత సంఘటన్ జాతీయ ప్రధాన కార్యదర్శి: డాక్టర్ పరికిపండ్ల అశోక్

**జిల్లా కేంద్రంలోని మసీదులో జాతీయ సమైక్యతా రక్షాబంధన్ కార్యక్రమం ప్రారంభం**

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 27మహబూబబాద్ జిల్లా పట్టణ పరిధిలోహిందూ ముస్లిం భాయి భాయి అంటూ, ఒక మనిషికి ఇంకో మనిషి రక్షణ గా తోడుండాలని, ప్రతి మతం ఇంకో మతాన్ని గౌరవించుకోవాలని తెలియజేస్తూ ప్రపంచ శాంతి లక్ష్యంగా రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని జాతీయ సమైక్యత సంఘటన్ ఆధ్వర్యంలో గురు వారం నాడు సంఘటన్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్ మతసామరస్య రక్షాబంధన్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంతంలోని మసీదులో ముస్లిం సోదరులకు రాఖీలు కట్టి మతసామరస్యాన్ని చాటారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ అశోక్ మాట్లాడుతూ 2015లో మాజీ రాష్ట్రపతి, మహారాష్ట్రలోని జల్గాం నివాసి ప్రతిభా దేవి సింగ్ పాటిల్ ప్రారంభించిన జాతీయ సమైక్యత సంఘటన్ సంస్థ ప్రతి సంవత్సరం వివిధ కులమతాల పండుగల సందర్భంలో ఒక మతానికి ఇంకో మతం రక్షణ అనే నినాదంతో మతసామరస్య రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు, ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పండ్ల వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత షేక్ సుభాని,




ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ జిల్లా నాయకులు మహమ్మద్ వహీద్, అమీర్, షేక్ మహబూబ్, జాకీర్, భాష, ఇమాంపాషా, నయీమ్, అక్బర్, హుస్సేన్, జానీ మియా లతోపాటు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పరికిపండ్ల సహజ తదితరులు పాల్గొన్నారు

# గిరిజనుల హక్కుల సాధనకై మార్చి 29న చలో మానుకోట ను విజయవంతం చేయండ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 27మహబూబాబాద్ జిల్లాలంబాడి సామాజిక వర్గ ఎమ్మెల్యేకు క్యాబినెట్ మంత్రి పదవి ఇవ్వాలిబోడ రమేష్ నాయక్లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్తేజావత్ వాసు నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిబోడ రమేష్ నాయక్లంబాడి హక్కుల పోరాట సమితి డోర్నకల్ నియోజకవర్గ అధ్యక్షులుడోర్నకల్ నియోజకవర్గ అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ గారి ఆధ్వర్యంలో మరిపెడ మండలంలోని మాకుల తండా లో జరిగిన సమావేశంలో ఈనెల 29 న మానుకోటలో ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో గిరిజనుల హక్కుల సాధనకై జరిగే చలో మానుకోట సభను విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 12 శాతం గల జనాభా కలిగి ఉన్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి గిరిజనులు అందరూ గంపగుత్తగా ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను, ఎంపీలను గెలిపించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం కావస్తున్నా కూడా గిరిజనులకు సంబంధించిన ఎస్టీ కార్పొరేషన్ నిధులు గాని, ట్రైకార్ లోన్లు గాని, గిరిజనుల అభివృద్ధి కోసం 350 కోట్లు కేటాయించారు కానీ ఇప్పటివరకు ఎటువంటి ఒక్క రూపాయి కూడా బడ్జెట్ విడుదల చేయలేదని అన్నారు. అదేవిధంగా లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఏ ఒక్క ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. గెలిచిన లంబాడి సామాజిక వర్గం ఎమ్మెల్యేలలో ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లంబాడీల మాతృభాషా ఆయన గోర్ బోలి ను గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సమగ్రమైన కుల గణన చేపట్టి రాష్ట్రంలో 12 శాతం, కేంద్రంలో 14 శాతం వరకు రిజర్వేషన్ కల్పించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు. కుల వర్గీకరణలో క్రీమీలేయర్ ను పాటించి రిజర్వేషన్లను జీరో చేసే కుట్రను విరమించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి తండాల, గుడాల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి వాటి



అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఏజెన్సీ చట్టాలను 100% అమలు చేయాలని అన్నారు. మైదాన ప్రాంతాలలో ఉండే ప్రతి జిల్లాలలో మైదాన ప్రాంత ఐటిడిఏ లను ఏర్పాటు చేసి గిరిజనులు అభివృద్ధి చెందే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవుట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ విధానంలో ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో గిరిజన మ్యూజియం ను ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో లంబాడీల కోసం కమ్యూనిటీ హాల్ లను నిర్మించాలని కోరారు. గురుకులాలు, ఆశ్రమ హాస్టల్ లలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రెవిన్యూ చట్టాన్ని వెంటనే అమలు చేసి గిరిజనులకు సంబంధించిన భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించి గిరిజనుల భూములు కబ్జాకు గురికాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య బాలాజీ నాయక్ హతిరం నాయక్ ప్రకాష్ నాయక్ రవి నాయక్ బాల నాయక్ నరేష్ నాయక్ ఉజ్వల్ నాయక్ సామ్యా నాయక్ లక్ష్మణ్ నాయక్ సీతారాం సా

# ఎమ్మెల్యే మురళీ నాయక్ కు మంత్రిపదవి రావాలి

**101 కొబ్బరికాయలకొట్టి ముత్యాలమ్మగుడిలో పూజలు**

**శంతన్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,రాష్ట్ర బీసీ నేత.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 27
మహబూబాబాద్ పట్టణ పరిధిలో ముత్యాలమ్మ గుడి సెంటర్,మానుకోట.మానుకోట ఎమ్మెల్యే డా. బి. మురళీ నాయక్ కు మంత్రిపదవి రావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర బీసీ నేత శంతన్ రామరాజు ఆకాంక్షించారు. స్థానిక ముత్యాలమ్మ గుడిలో 101 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శంతన్ రామరాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే మురళీ నాయక్ కు చోటు కల్పించాలని అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశాడు. నియోజకవర్గ చరిత్రలో




ఎన్నడూలేని విధంగా అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచి జనహృదయాలు గెలుచుకున్న గొప్పనాయకుడు మురళీ నాయక్ అని అన్నాడు. ఇలాంటి యువ నాయకునికి మంత్రిపదవి ఇస్తే మానుకోట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నాడు. మానుకోటలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై గత సంవత్సర కాలంగా అలుపెరుగని యుద్ధం చేస్తున్నాడని అన్నాడు. మురళీ నాయక్ కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తే ఈ ప్రాంతం విద్యా, వైద్య, వ్యాపార, పర్యాటక కేంద్ర హబ్ గా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నాడు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన మానుకోటకు మరిన్ని నిధులు రావాలన్నా, ఈప్రాంత బడుగు బలహీనవర్గాల్లో పురోగతి ఉండాలన్నా మురళీ నాయక్ కు మంత్రిపదవి రావాల్సిందే అని అన్నాడు. నిత్యం నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ తనప్రజల సంతోషం కోసం పాటుపడుతున్న గొప్ప వ్యక్తి ఎమ్మెల్యే మురళి నాయక్ అని అన్నాడు. మానుకోట నడిబొడ్డున కొలువైవున్న ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో మానుకోటకు మంత్రిపదవి వరిస్తుందనే నమ్మకం మకుందని విశ్వాసం వ్యక్తంచేశాడు. ఇంకా ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ రాములు నాయక్, సోమారపు వీరస్వామి, సిరిపురం వీరు, బంజెర వెంకట్ రెడ్డి, గోనె శ్యామ్, నరేష్ రెడ్డి, కోలా సత్యం, కొండి సాయికిరణ్ నేత, ఆల్వాల లాలయ్య, మల్లేష్, గుంజె హన్మంతు, గుగులోత్ చెక్రు, నారాయణ్ సింగ్ తో పాటు ఎమ్మెల్యే మురళీ నాయక్ అభిమానులు, ఫాలోవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 8వ ఉషు ఫెడరేషన్ కప్ లో జాహేద్ మాస్టర్ కు అవార్డు, ఘనసన్మానం.





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 27
మహబూబాబాద్ జిల్లాలో ఎంతో మంది బాలబాలికలను ఆత్మరక్షణ క్రీడలో నిష్ణాతులను చేస్తూ స్వయంగా తన ఇద్దరు కుమార్తెలను నేషనల్ స్థాయిలో ఛాంపియన్లుగా నిలబెట్టి నేడు తెలంగాణా ఉషు కోచ్ గా టీమ్ తో కలసి బిలాస్ పూర్,బహేత్ రాజ్ లో జరిగిన " 8వ ఫెడరేషన్ కప్ నేషనల్ ఉషు ఛాంపియన్ షిప్ " లో తెలంగాణా సత్తా చాటిన మేలైన క్రీడాకారుల కోచ్ జాహెద్ ను సీఈవో సోహైల్ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణా కోచ్ ఉషు మాస్టర్ జాహెద్ మాట్లాడుతూ తనకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని ,ఈ ప్రోత్సాహంతో మరింత మంది ఉషు క్రీడాకారులను ఇంటర్నేషనల్ స్థాయికి తీసుకు వెళ్లి మన ఇండియా కీర్తి కిరీటంలో ఉషు చాంపియన్ షిప్ కైవసం చేసుకునేలా క్రీడాకారులను తీర్చి దిద్దుతామని ఆశాభావం వ్యక్తం చేశారు మాస్టర్ జాహెద్. ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర ఉషు క్రీడా విభాగం,క్రీడాభిమానులు మాస్టర్ జాహెద్ కు శుభాకాంక్షలు తెలిపారు.



# వడ్డెర గూడెంలో ఘనంగా ఈదమ్మ బోనాలు

జనసముద్రం న్యూస్ మార్చి 27: డిండి :-నల్లగొండ జిల్లా డిండి మండలం వావిల్ కోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని వడ్డెర గూడెం గ్రామంలో ప్రతి ఏడాది కన్నుల పండగలా వడ్డెరలు భక్తి,శ్రద్దలతో జరుపుకొనే ఈదమ్మ తల్లి బోనాల పండగ ను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు.మహిళలు బోనాలు ఎత్తుకొని,డప్పు చప్పుళ్లతో భారీ జనసందోహం నడుమ పిల్లా పాపలతో కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఊరంతా బేదాభి ప్రాయాలు లేకుండా ఏక తాటిపై ఈ పండగను జరుపుకోవడం విశేషం.చిరకాలం తమపై అమ్మవారి ఆశీస్సులు,చల్లని దీవెనలు ఉంచాలని పాడి పంటలతో,అన్నివిధాల ప్రజలు బాగుండేలా ఆశీర్వదించాలని గ్రామ పెద్దలు ఈదమ్మా తల్లికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఓర్సు ముత్యాలు,మాజీ ఎంపీటీసీ ఓర్సు అంజయ్య,బత్తుల శ్రీను,వెంకటయ్య,మాజీ సర్పంచ్ వెంకటయ్య, తిరు పతయ్య, జగన్,వెంకటేశ్,వెంకటయ్య,గణేష్, లక్ష్మీనారాయణ, రాములు, సహదేవ్,రమేష్, బుచ్చయ్య,పెద్ద వెంకటయ్య,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యకు ఆహ్వానం

## -ఆహ్వాన పత్రికను అందజేసిన విగ్రహ కమిటీ సభ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.27)
జనసముద్రం న్యూస్ బీబీనగర్:-తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98 వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 3వ తేదీన బీబీనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహవిష్కరణ కార్యక్రమానికి రావాలని కోరుతూ రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కురుమ ని విగ్రహ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ చైర్మన్ సోము రమేష్ కురుమ,ముఖ్య సలహాదారులు జాన సత్యనారాయణ కురుమ,ప్రధాన కార్యదర్శి గూదే శ్రీశైలం కురుమ,ఉపాధ్యక్షుడు మంగ అశోక్ కుమార్,భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య,గుండెబోయిన అయోధ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే ఎల్ఆర్ఎస్ పై అధికారులు శ్రద్ధ వహించాలి

## -కొమ్మిడి మహిపాల్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.27)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయంలో ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించాక పలు కారణాలతో తిరస్కరించిన తర్వాత చెల్లించిన రుసుములో 10% కోత విధించి ఇవ్వడం సరికాదు అని,ప్రజల పట్ల వివక్ష చూపొద్దని ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించే ముందు భూమి పత్రాలను స్పష్టతగా చూసుకోవాలని సూచించారు.ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే ఎల్ఆర్ఎస్ పథకం పై అధికారులు శ్రద్ధ వహించి సజావుగా ప్రక్రియను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువ మోర్చా నాయకులు కొమ్మిడి విక్రాంత్ రెడ్డి,అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం 28 మార్చి,2025

# చలివేంద్రం ప్రారంభం




జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట
మండలం మార్చి 27 మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ మన్నన్ చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించారు.
తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీవో రమాదేవి, ఆదేశాలతో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# హుజురాబాద్ పోచమ్మ ఆలయ కమిటీ ఉగాది వేడుకలకు ముఖ్య అతిథిగా సీఐ తిరుమల్ గౌడ్ కు ఆహ్వానం.



జనసముద్రం న్యూస్:(మార్చి 27)హుజురాబాద్.
హైదరాబాద్ పట్టణంలోని స్థానిక పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పోచమ్మ దేవాలయంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు.
ఈ సందర్భంగా హుజురాబాద్ సీఐ తిరుమల్ గౌడ్ను ముఖ్య అతిథిగా ఆహ్వానించి కమిటీ సభ్యులు ఆయనకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సీఐ తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ..."ఉగాది అంటేనే కొత్త ఆరంభానికి సంకేతం ప్రతి ఒక్కరూ సత్సంకల్పాలతో ముందుకు సాగాలి " అని సూచించారు. ఇలాంటి వేడుకలు ప్రజలను ఐక్యంగా ఉంచే అవకాశం కల్పిస్తాయని సమాజంలో శాంతిసౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కమిటీ సభ్యులు,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# వివిధ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
జనసముద్రం న్యూస్(మార్చి.27)

పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్ షిప్ నుంచి పలువురు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు,యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మెట్టు గణేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల చేరికలు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో వారి యొక్క నివాసం నందు నాయకులకు,కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటిక్యాల కృష్ణారెడ్డి,వైస్ ప్రెసిడెంట్ బద్రి హేమంత్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఎర్ర రాజు,ఓబీసీ సెల్ కన్వీనర్ చంద్రకాంత్,పోచారం మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకిటి యుగేందర్,సీనియర్ నాయకులు బద్దం వెంకట్ రెడ్డి,



మెట్టునరసింహారెడ్డి,నరేష్‌గౌడ్,బద్దంనరసింహారెడ్డి, శ్రవణ్ కుమార్,రాజేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసిన కాంగ్రెస్ నాయకులు




జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మంత్రి వర్గంలో అవకాశం కల్పిస్తున్నట్లు వస్తున్న ప్రచారం నేపథ్యంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ గురువారం తెలిపాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు తెలంగాణ ఏర్పాటు చేయడం కోసం ఆత్మబలి దానాలు చేసుకుంటున్న క్రమంలో తల్లి సోనియా గాంధీ ఒప్పించి వెంటనే తెలంగాణను ప్రకటించేందుకు కృషి చేశారని ఆమె రుణం తీర్చుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిందని అన్నారు అందులో భాగంగా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి కల్పిస్తే ఆనాడు ఆయన చేసిన పోరాటాన్నికీ గుర్తించి న్యాయం చేసిన వాళ్ళు అవుతారని అందుకోసం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈనేపథ్యంలోనే ఆయనకు మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు . రాజగోపాల్ రెడ్డికి మంత్రిగా అవకాశం దక్కడంతో మునుగోడు నియోజకవర్గం తోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సుజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి యనగండ్ల సుధాకర్ మాజీ కోప్షన్ సభ్యులు సయ్యద్ ముల్తానిషా పాల్గొని ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాదయాత్రను విజయవంతం చేయాలి

## ప్రజా కార్యాలయం గంగాధరలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పాలనలో ప్రశ్నార్థకంగా మారిన రాజ్యాంగ పరిరక్షణ కోసం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ అన్నారు. గురువారం గంగాధరలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యాలయంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా ఏడాది కాలంపాటు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోని ప్రతి గడపను తడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పాదయాత్రను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో ఏప్రిల్ నెల మొదటి వారంలో నిర్వహిస్తున్న పాదయాత్రలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొంటారని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాలు ఎస్సీ, బీసీ, మైనార్టీ మహిళ, ఎస్టి, యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




ఈ కార్యక్రమంలో జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, రామిడి రాజిరెడ్డి, సత్తు కనుకయ్య, కొల్లిపాక స్వామి, దోర్నాల శ్రీనివాసరెడ్డి, వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దికొండ మధు, పెంచాల చందు, గరికంటి కరుణాకర్, బొడ్డు మహేష్, ముచ్చ శంకరయ్య, దూలం వీరేశం గౌడ్, నాయకులు తాళ్ళ శ్రీనివాస్, రాచమల్ల భాస్కర్, గుజ్జుల బాపురెడ్డి, రేండ్ల శ్రీనివాస్, చిప్ప చక్రపాణి, గంగాధర సుదర్శన్, పోత్తూరి ప్రభాకర్, అంజయ్య, వేముల అంజి, ముద్దం నగేష్, ఆనంద్, సాయి గౌడ్, రాజేశం, మ్యాక వినోద్, కరిం, మంత్రి మహేందర్ ,కుమార్, తదితరులు పాల్గొన్నారు

# పోచంపల్లి నుండి భువనగిరి జిల్లా కేంద్రానికి వెళ్లే రోడ్డును డబల్ రోడ్డుగా మార్చాలి

**- మండల,పట్టణంలో పేరుకపోయినా ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్**







యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.27)
జనసముద్రం న్యూస్

భూదాన్ పోచంపల్లి పట్టణం నుండి భువనగిరి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి పూర్వపు రోడ్డు అయినా రేవణపల్లి నుండి పెద్దరావులపల్లి వరకు ఏర్పడ్డ రోడ్డు గుంతలను పూడ్చి,ఆ రోడ్డును డబల్ రోడ్డుగా మార్చి వేయాలి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. గురువారం రోజున సిపిఎం భూధాన్ పోచంపల్లి మండల,పట్టణ కమిటీల ఆధ్వర్యంలో రోడ్డును డబల్ రోడ్డుగా మార్చాలని,మండల పట్టణంలో పేరుకపోయినా ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పెద్దరావులపల్లి నుండి మండలతహశీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి,ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని పెద్దరావులపల్లిలో పాదయాత్రలోంప్రారంభించి,తహశీల్దార్‌కార్యాలయం వద్ద జరిగిన ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ భువనగిరి జిల్లా కేంద్రానికి పూర్వపు రోడ్డు అయినా పెద్దరావులపల్లి రోడ్డు డబల్ రోడ్డుగా మారిస్తే జిల్లా కేంద్రానికి అవసరాలరీత్యా వెళ్లేవారికి 8 కిలోమీటర్లు తగ్గుతుందని,టోల్ ప్లాజా సమస్య కూడా తీరుతుంది అన్నారు.
ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఆ రోడ్డుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉన్న సింగిల్ రోడ్డు గుంతలు పడి ప్రయాణికులు ప్రమాదాల గురవుతున్నారని ఆ గుంతలను పూడ్చాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా 30 శాతం నుండి 40 శాతం వరకు రైతులకు రుణమాఫీ కాలేదని,రైతు భరోసా కింద డబ్బులు రాలేదని వారందరికీ వెంటనే ఇవ్వాలని కోరారు. ఇంకా ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు,పెన్షన్లు కూడా అర్హత కలిగిన వారందరికీ ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి మండలం,పట్టణంలో మూసీ నీళ్ల ఆధారంగానే పంటలు పండిస్తున్నామని దీనితో అనేక రకాలైన ఇబ్బందులకు,జబ్బులకురైతులు,ప్రజలుగురవుతున్నారనిఇప్పటికైనాప్రభుత్వంస్పందించిప్రత్యామ్నాయంగా గోదావరి నది జలాలను అందించాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా లింక్ రోడ్ల సమస్య, అక్కడక్కడ మూసీ కాలువలపైన బ్రిడ్జిల నిర్మాణం ఇలాంటి సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని అన్నారు.
మండల పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల హాస్పిటల్ గా మార్చి 24 గంటల వైద్యాన్ని అందించాలని,ఇంకా ఆయా గ్రామాల్లో నిర్మాణంలో లేని అంగన్వాడి, గ్రామపంచాయతీ కార్యాలయాలను నిర్మాణం చేయాలని వారు డిమాండ్ చేశారు. పట్టణంలో మండలంలో పూర్తయిన డబల్ బెడ్ రూం ఇండ్లను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు.
అనంతరం సమస్యలతో కూడిన మెమొరండాన్ని ఇంచార్జ్ తహశీల్దార్ కు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎంసీనియర్‌నాయకులుగూడూరుఅంజిరెడ్డి,సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్,మాజీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి,మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు,ప్రసాదం విష్ణు,గూడూరు బుచ్చిరెడ్డి,అందెల జ్యోతి,పార్టీ పట్టణ,మండల కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి,బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ ,పార్టీ మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి,నెలకంటి జంగయ్య,కల్కూరి బిక్షపతి,పత్తి బిక్షపతి,బోయినపల్లి పుష్పలత,బేతి కమలమ్మ,కోట అశోక్,సామ జంగారెడ్డి,నాయకులు కంజర్లఅశోక్,వారాల మల్లారెడ్డి,కోట రమేష్,ముద్దం సత్తయ్య,గుర్రంరామచంద్రారెడ్డి,వీరారెడ్డి,రాజు,అనసూయ,మరి సోమయ్య,భూపాల్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,జంగారెడ్డి,పాండురంగారెడ్డి,గూనిబిక్షపతి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లు కార్మికుల సంఘాలు సమ్మెకు సర్వం సమయుక్తం

జనసముద్రం న్యూస్ మార్చి 28
హుజూర్నగర్ నియోజకవర్గం అలవాల రవి

బిరైస్ మిల్లు కార్మికుల సంఘాలు సమ్మెకు సర్వం సమాయుక్తంఅవుతూపోరాటానికిసిద్ధమవుతున్నారని దీనికి మిల్లర్స్ అసోసియేషన్ కమిటీ కారణమని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి విలేకరులకు తెలిపినారు.
27/ 3 /2025 గురువారం హుజూర్నగర్లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్లో కార్మిక సంఘాల నాయకులు కార్మికులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కమిటీ జాయింట్ చర్చలు జరిగినాయి గత అక్టోబర్ 31 నాటికి రెండు సంవత్సరాల అగ్రిమెంట్ పూర్తి అవుతున్న ఈరోజు వరకు చర్చలు ఫల ప్రదం కాలేదని మధ్యలో పలు దఫాలుగా సుదీర్ఘంగా చర్చలు జరిగినా ఉన్న వేతనంపై నెలకి మిల్లు



యాజమాన్యం 2000/రూ లు రూపాయలకి కార్మికులు 3500/రూ లు కాద ఆగిపోయింది ఈ సందర్భంగా మొత్తం ఐదు నెలలు అవుతున్న యాజమాన్యం నాన బెట్టడం ఇతర జిల్లాల గురించి చెప్పటం వెరే పట్టణాల లో పద్ధతులు చెప్పటం ఇలా పొద్దు ఎల్లపుచ్చుకుంటూ సమస్య పరిష్కారం చేయడానికి ముందుకు రాకపోవడం అన్యాయమని ఈరోజుజరిగినచర్చలలోఒకసందర్భంలోయాజమాన్యం కార్మికులు సీరియస్గాయి చర్చ జరిగిందని రోషపతి తెలిపినారు
ఈనెల 31లోపున మరొక సారి చర్చలు కి పిలిచి ఈనాడు పెరుగుతున్న నిత్యవసర వస్తువులు ధరలకు అనుగుణంగా వెతనాలు పెంచాలని లేబర్ కమిషనర్ చోరవ తీసుకోవాలని రోషపతి కోరినారు చర్చ,ల లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు గజ్జి ప్రభాకర్ గెల్లి అప్పారావు మూడు కారిమిక
సంఘాలు నాయకులు మరియు టి ఎన్ టి యు సి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గుండెబోయిన ఎంకన్న యాదవ్ కంకణాల రామయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మన ఇంటి లో "అదనపు సామానులు "మరొకరికి "ఉపయోగం ",, లంకా డాక్టర్ రామనాదం, పుతుంభాక, పారుపల్లి పేదల సహాయర్ధం - హెల్పింగ్ హోమ్ ఏర్పాటు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర మార్చ్ 27,
అబ్బా ఇల్లు అంతా సామాన్లు తో నిండిపోయింది ఈ పాతబిందె ప్రక్కన పెట్టు ఈ పాత వంటపాత్ర ఆ మూలకు పెట్టు అని ఇలా ఎన్నో పాత సామానులు ఒక స్టోర్ రూమ్ లో ఎన్నాళ్ళు దాచుదాం...
అందుకే కనీసం గృహ అవసరం నిమిత్తం కొంతమంది పేదలు అనాధ కుటుంబాలు మినిమమ్ హోమ్ నీడ్స్ లేక ఇబ్బందులు పడుతుంటారు
దీనిని దృష్టిలో ఉంచుకొని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ పిలుపు మేరకు "దయ గల గోడ "ఖమ్మం హెడ్ క్వార్టర్ హాస్పటల్ ల్లో మన ఇంటి లో అదనపు వస్తువులు మరొకరికి ఉపయోగం అని ప్రారంబించిన మహా కార్యక్రమం
దాన్ని ఆదర్శంగా తీసుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బానోత్ కళావతి భాయ్ ఆదేశాలు మేరకు కలెక్టర్ గారి పిలుపు మేరకు ఇలాంటి కార్యక్రమం చేపట్టాలిని సూచనలు మేరకు ఈరోజు మధిర పట్నంలో ఆజాద్ రోడ్డు లో ప్రముఖ సంఘసేవకులు ఆరోగ్య పర్యవేక్షకులు లంకా










కొండయ్య బృందం హెల్పింగ్హోమ్ పేరు తో పాత సామానులు దాతలు గృహము నుండి ఉచితముగా సేకరించి కొండయ్య గృహ ప్రాంగణంలో ప్రముఖ ఉత్తమ రాజాకీయ వేత్త సీనియర్ వైద్యులు డాక్టర్ రామనాదం, ప్రముఖ రంగస్థలసమాఖ్య అధ్యక్షులు శ్రీ పుతుంభాక శ్రీ కృష్ణ ప్రసాద్ రావు, విశ్రాంతి ఉపాధ్యాయులు మరియు పి వీ ఆర్ &యస్ ఫౌండేషన్ నిర్వహు లు పారుపల్లి వెంకటేశ్వరావు, రామభక్త సీతయ్య కళా పరిషత్ నిర్వహుకులు మధిర బాబ్లా, లంకా కొండయ్య చేతులు మీదగా ప్రారంభించినారు నిరుపేద కుటుంబములుకు గృహోపకరణాలు పంచిపెట్టినారు మీనవోలు మధిర రాయపట్నం నివాసులుకు ఈ వస్తువులు పంపిణిచేసినారు
ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇలాంటి మహా పుణ్యకార్యం ప్రతి ఒక్కరు చేసి మానవత్వం చాటుకోవాలి అని అన్నారు
సామానులు ఇచ్చినా దాతలు మొదటిగా స్పందించిన దొడ్డా శ్రీనివాస్రావు (ప్రముఖ ఆర్య వైశ్య కుటింభికులు, విశ్రాంతి ఉపాధ్యాయులు తొండపు నాగేశ్వరావు రాజవరం, కురువెళ్ల కృష్ణా గారు వెలివెల శ్రీధర్ గారు కోన జగదీష్ తదితరులు ఉచితంగా సామానులు ఇచ్చి మానవత్వం చాటుకున్నారు
ఈ కార్యక్రమం లో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్ లు పాల్గొన్నారు

# నిరసనల పేరుతో బిఆర్ఎస్ పార్టీ డ్రామాలు అడాడం సబబు కాదు

**- అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసనలు పేరుతో డ్రామాలాడుతున్నారు**

**- బీబీనగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్**

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.27)
జనసముద్రం న్యూస్

బీబీనగర్ పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసనలు పేరుతో డ్రామాలు చేయడం సిగ్గుచేటు అని,బిఆర్ఎస్ పాలనలోని బీబీనగర్ పట్టణంలోని డ్రైనేజీ కాలువను బీబీనగర్ పెద్ద చెరువులో కలపడం జరిగిందని,లేప్రసి కాలనీ సమీపంలోనే ఎయిమ్స్ వ్యర్థ పదార్థాలను కాల్చి వేయడం వంటి పనులు జరిగాయాన్నారు. అప్పుడు ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్ రెడ్డి స్థానిక సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు ఉన్నారని,అప్పుడు కాలుష్యాన్ని పట్టించుకోని వారు ఇప్పుడు కాలుష్యం



పేరుతో డ్రామాలు చేయడం సిగ్గుచేటున్నారు.
బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల కాలంలో పార్టీ మండల పార్టీ అధ్యక్షునిగా ఉన్న వ్యక్తి,గత ఐదు సంవత్సరాల పాలన కొనసాగించిన స్థానిక ప్రజాప్రతినిధి ఇట్టి కార్యక్రమంలో పాల్గొని నిరసన తెలియజేయడం పట్లప్రజలునవ్వుకుంటున్నారనితెలిపారు. అధికారంలో ఉన్నన్నాళ్ళు ప్రజా సమస్యలు పట్టించుకోకుండా గతఎమ్మెల్యేశేఖర్‌రెడ్డి,మరియుఆపార్టీప్రజాప్రతినిధులు,నాయకులుఇప్పుడుప్రజాసమస్యలపేరుతోవారిఅసమర్థతనుకప్పిపుచ్చుకునేందుకుడ్రామాలుచేస్తున్నారన్నారు. పదేళ్ల కాలంలో అసెంబ్లీలో పది నిమిషాలు మాట్లాడనిశేఖర్‌రెడ్డిప్రజలసమస్యలుపట్టించుకోలేకపోవడం అందరికీ తెలుసని,నియోజవర్గంలోని అనేక సమస్యలనుఅసెంబ్లీలోప్రస్తావిస్తూ పరిష్కరించేందుకు కోట్ల రూపాయలు నిధులను కొట్లాడి తెస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి నియోజకవర్గంలో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక నిరసనలు పేరుతోడ్రామాలుచేస్తున్నారుఅన్నారు. నియోజకవర్గంలోని సమస్యల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని విమర్శించే స్థాయి అర్హత బిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. ఇకనైనా డ్రామాలుమానుకోకపోతే ప్రజల సహకారంతో తగిన రీతిలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

# బీహెచ్ఈఎల్ ,సింగరేణి అధికారులు సమన్వయ సమావేశం.

జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చి 27:
జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న800 మెగావాట్ల మూడో యూనిట్ కు సంబంధించిన నిర్మాణ సంస్థ బీహెచ్ఈఎల్ (భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్) సింగరేణి సంస్థ అధికారుల మధ్య సమన్వయ సమావేశాన్ని గురువారం రోజున జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ అడ్మిన్ భవనం లోని సమావేశ మందిరంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసినారు, సమన్వయ సమావేశానికి ముఖ్యఅతిథిగా సింగరేణి(డైరెక్టర్)(ఈ అండ్ ఎం) డి సత్యనారాయణ రావు,డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్. వి సూర్యనారాయణ, జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ ఇంచార్జ్ ఈ డి కే శ్రీనివాసులు, నిర్మాణ సంస్థ బి హెచ్ ఈ ఎల్, నుండి వినోద్ జాకబ్ సామ్ (ఈ డి)( పి ఎస్ ఎస్ ఆర్), పాల్గొన్నారు, సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి సత్యనారాయణ రావు, మాట్లాడుతూ జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో మూడో యూనిట్ నిర్మాణానికి బీహెచ్ఈఎల్ తో సింగరేణి సంస్థ ఒప్పందం చేసుకున్నట్టు, దీనిలో భాగంగా మొదటి సైట్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందని, సైట్




మీటింగ్ ముందస్తు ప్రణాళికలు, టెక్నికల్ రివ్యూస్, నిర్మాణాలకు సంబంధించిన షెడ్యూల్, క్వాలిటీ, ఆడిట్, బిల్లింగ్ కు సంబంధించిన విధానాల గురించి, మూడో యూనిట్ ప్రతిపాదిత స్థలం అన్ని విధాలుగా అందుబాటులో ఉన్నదని మూడో యూనిట్ నిర్మాణానికి ఒప్పందం ప్రకారం సింగరేణి సంస్థ తరపున అన్ని రకాలుగా నిర్మాణ సంస్థ బిహెచ్ఇఎల్ కు సహకరిస్తామన్నారు, డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్వి సూర్యనారాయణ, మాట్లాడుతూ మూడో యూనిట్ కు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలుఅందుబాటులో ఉన్నాయని అనుకున్న విధంగా నిర్ణీత సమయంలో నూతన ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని నిర్మాణ సంస్థ బీహెచ్ఈఎల్ ను కోరారు, జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ ఇన్చార్జి ఈడి కే, శ్రీనివాసులు మాట్లాడుతూ మూడో యూనిట్ నిర్మించే భూమి పరీక్షలు, సైట్ మొబిలైజేషన్ పనులను ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభించాలని నిర్మాణ సంస్థ బిహెచ్ఇఎల్ ను కోరడం జరిగింది, కార్యక్రమంలో డైరెక్టర్ (ప్లానింగ్ & ప్రాజెక్ట్స్) & (పా), కే వెంకటేశ్వర్లు, జీఎం (కోఆర్డినేషన్) ఎస్ డి, ఎం సుభాని, జీఎం (మెటీరియల్ ప్రొక్యూర్మెంట్)ఏం సుబ్బారావు, జీఎం (సివిల్) టి సూర్యనారాయణ, జీఎం (ఫైనాన్స్) ఎం సుబ్బారావు, (పవర్ ప్రాజెక్ట్) విశ్వనాథ రాజు, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, ఏజీఎం (ఈ అండ్ ఎం) మదన్మోహన్, డీజీఎం (సివిల్) అజా జుల్ల ఖాన్, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారం, 800 మెగావాట్లప్రాజెక్ట్కోఆర్డినేటర్,ఎంవివేణుగోపాలరావు ,బీహెచ్ఈఎల్అధికారులు(ఏజీఎం)ఆశ,(ఏజీఎం) శివచరణ్వర్మ,ఏజీఎంమధుకిరణ్పాల్గొన్నారు

# మానుకోట జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన తోట సుభాష్, టీం.

**- 130 ఓట్లు ఆదిత్యంతో గెలిచిన తోట శుభాష్.**
**- తెలంగాణా రాష్ట్రంలో చరిత్ర సృష్టించిన మానుకోట జిల్లా అసోసియేషన్ ఎలక్షన్ రాష్ట్రానికి వెన్నుముక.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 27
మహబూబాబాద్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి ఎన్నిక 27-03-2025 గురువారం రోజు ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు ఎలక్షన్ మహబూబాబాద్ జిల్లాలోని సాలార్ తండా సమీపంలో గల సమీకృత కలెక్టర్ కార్యాలయం ఎదురుగా గల నూతన భవనంలో ఎన్నికలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సంబంధించి గౌరవ ముఖ్య అతిథులు ఎలక్షన్ ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర



ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ హుస్సేన్,ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్అధ్యక్షులుగాదెలింగమూర్తిసారాధ్యంలో ఎలక్షన్ ఆఫీసర్స్ గా దేశబోయిన రామ్మూర్తి, కల్లూరి నాగేంద్ర చారి,కొలిపాక పుల్లారావు,యం డి నాసర్,పిట్టల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బందోబస్తుగా ఎలక్షన్స్ ప్రారంభం కావడంతో జిల్లాలోని అన్ని మండలాల ఫోటోగ్రాఫర్లు ఎన్నిక స్థలానికి చేరుకొని తమతమ ఓటును హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం నాలుగు గంటల అనంతరం ఎన్నికల కమిటీకోట్ల లెక్కింపు నిర్వహించగా,మహబూబాబాద్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ మొత్తం సభ్యుల సంఖ్య 786 కాగా అందులో ఓటు హక్కును వినియోగించుకున్న వారి సంఖ్య 652 ఓట్లు ఇందులో ఇరు వర్గాలకు పోలైన ఓట్ల సంఖ్య వేరువేరుగాతోటసుభాష్ఏనుగు గుర్తుకు(392),నీలం రమేష్ ఇల్లు గుర్తుకు(262),ఇరువురు 130 ఓట్ల మెజార్టీతో తోట సుభాష్ విజయం సాధించారు. అనంతరం జిల్లాలోని ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులందరూ ఆనందంతో సంబరాలు జరుపుకున్నారు,అనంతరం డీజే సౌండ్ సిస్టంతోడ్యాన్సులతోఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు.

# డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ చింతలపూడి



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మార్చి 27
ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు కె.వి.యన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీవు ) , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య , వారి ఆదేశాలు ప్రకారము నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో కామవరపుకోట మండలం కొండగూడెం గ్రామము లో విఆర్ఓ సమక్షంలో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా లికరిపోతూ ధనబాబు, అను వ్యక్తి కి సంభందించిన ప్లాస్టిక్ డ్రమ్ములో నిల్వ ఉంచిన (300) లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి, 20 లీటర్ల నాటు సారాయి ని స్వాధీనపరుచుకుని అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది! స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ. అబ్దుల్ ఖలీల్,మరియుసిబ్బందిపాల్గొన్నారుఅని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

# పగడాల ప్రవీణ్ ఆత్మకు శాంతి కోరుతూ ఏబీఎన్ చర్చి సంఘం ర్యాలీ నిర్వహించారు

దొనకొండ మార్చి 27జనసముద్రం న్యూస్
మండల కేంద్రంలో బేతేల్ పురంలో పాస్టరు ప్రవీణ్ ఆత్మకు శాంతి కోరాలంటూ దొనకొండ ఏబీ ఎం చర్చ్ సంఘ సభ్యులు శాంతి యుత ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం తో పాటు కోవొత్తుల ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలోపాస్టర్ డి.ప్రభుదాస్, స్టాండింగ్ కమిటీసభ్యులు,యవ్వనస్థుల, స్త్రీలు పాలుగొనడం జరిగింది. .










# దశదినకర్మకు హాజరైన గోలి పింగల్ రెడ్డి,గోలి నరేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా
(మార్చి.27)జనసముద్రం న్యూస్
బీబీనగర్ పట్టణ వాస్తవ్యులైన దేవరుప్పల వెంకటేష్ మాతృమూర్తి దేవరుప్పల పెంటమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించడం జరిగింది.
పెంటమ్మ దశదినకర్మకు హాజరై వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,బీబీనగర్ మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి.



# ట్రాక్టర్ పై నుండి పడి వ్యక్తి మృతి.



కొడంగల్ మండల్ మార్చి 27 జనసముద్రం న్యూస్
కస్తూరి పల్లి గ్రామానికి చెందిన బుడగ జంగం గోపాల్ అనే వ్యక్తి దౌల్తాబాద్ మండలం కుప్పగిరి గ్రామంలో దర్గా దగ్గర కందూరు చేయుటకు కస్తూరి పల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ ట్రాక్టర్ను తీసుకొని అదే గ్రామానికి చెందిన నందిగామ వెంకటేష్, డ్రైవర్గా అదే గ్రామానికి చెందిన ఎం.కాశప్ప,50 డప్పు కొట్టుటకు తీసుకొని వాళ్ల బంధువులను ట్రాక్టర్లు కూర్చోబెట్టుకొని బయలుదేరగా మార్గమధ్యలో చంద్రకల్ గ్రామ శివారులో ట్రాక్టర్ డ్రైవరు అతివేగంగా జాగ్రత్తగా ట్రాక్టర్ను నడిపి రాయిపైకి ఎక్కించగా ట్రాక్టర్ డ్రైవర్ ఎడమవైపున కూర్చున్న కాశప్ప క్రింద పడి చాతిపై భాగంపై నుండి ట్రాలీ వెళ్ళగా అతనికి బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడని మృతుడి భార్య ఆశమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కొడంగల్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించామని దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్, తెలిపారు. మృతుడికి ముగ్గురు కుమారులు ఉన్నారని తెలిపారు.

# సి యం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 28
కూకట్పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో గురువారం నాడు ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు చేతుల మీదుగా కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ కు చెందిన బండారు సూర్య ప్రకాష్ (తండ్రి బి.వెంకటేశ్వరావు ) కు సి.యం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులు అందజేశారు రూ: 100000 /- రూపాయల చెక్కును మరియు మహమ్మద్ పీర్ అహ్మద్ (తండ్రి అమీన్ షబ్)కు 200000 /- రూపాయల చెక్కును అందజేశారు



# శ్రీవారి బ్రహ్మోత్సవములు- 2025
# తిరుమల తిరుపతి దేవస్థానం వారి శేష వస్త్ర సమర్పణ





కొడంగల్ మండల్ మార్చి 27 జనసముద్రం న్యూస్.
వికారాబాద్ జిల్లా పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన కొడంగల్ లోని శ్రీ మహా లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయం లో వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా టీటీడీ వారి తరుపున పట్టు వస్త్రాలు సమర్పించడం విశేషం. గతా 54 సంవత్సరాల నుండి అనాది గా వస్తున్న శేష వస్త్ర సమర్పణ. తిరుమల వేంకటేశ్వర స్వామి కొడంగల్ వచ్చినట్టుగ ఇక్కడ భక్తుల నమకం. దేవాలయ ధర్మకర్తలు టీటీడీ బృందం కి స్వాగతం పలికారు. టీటీడీ ఈ ఓ తరుపున డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ లోకనాథం ఆలయ ప్రదక్షిణ చేసి శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారికి మరియు ఉత్సవ మూర్తులకు శేష వస్త్రం (మెయిల్స్ కెల్పత్ ) సమర్పించారు. దేవాలయ అర్చకులు టిటిడి అధికారులు కి వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేసారు.

# భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన కోట. దేవదానం.

జనసముద్రం మార్చి 27
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.
గురువారం అత్యంత ప్రతిష్టాత్మకంగాజరిగిన భద్రాచలం బార్ అసోసియేషన్ ఎన్నికలలో సీనియర్ న్యాయవాది శ్రీకోట. దేవదానం భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగాఎన్నికైనారు. 27వ తేదీన జరిగిన ఎన్నికలలో న్యాయవాది శ్రీ చైతన్య పై దేవదానం విజయం సాధించారు. అధ్యక్షునిగా ఎన్నికైన దేవదానంను స్థానిక న్యాయవాదులు అభినందనలు తెలియజేశారు. స్నేహశీలి అందరికీ ఆప్తులైన శ్రీ దేవదానం విజయం పట్ల గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల.



రవికుమార్ శర్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ భద్రాచలం బార్అసోసియేషన్నూతనకమిటీవిజేతలకు అభినందనలు తెలిపారు

# యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ గా మురళీకృష్ణ

యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్ (మార్చి.27)
యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ గా మురళీకృష్ణ గురువారంరోజునబాధ్యతలుస్వీకరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వద్ద సేవలందించే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఆర్టీసీ డిపో కార్మికులు,సిబ్బంది సమన్వయంతో పనిచేసి డిపోకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు.నూతన డిపో మేనేజర్ కు సిబ్బంది ముత్యాలు కుమార్ శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.



H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136